APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | గురువారం | 09-01-2025 | సంపుటి : 15 | సంచిక : 178 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేష్



కుంభమేళాకు శ్రీవారి కళ్యాణరథం

2లో



సిఎం రేవంత్‌తో పుల్లెల గోపీచంద్ భేటీ

2లో

# కేసులు సమస్యే కాదు



- ఫార్ములా కేసులో పైసా అవినీతి లేదు
- న్యాయం కోసం సుప్రీంలో నేను కొట్లాడుతా
- రైతు, ప్రజా సమస్యలపై పార్టీ శ్రేణులు కొట్లాడాలి
- బిఆర్ఎస్ డైరీ ఆవిష్కరణలో కెటిఆర్ పిలుపు

**హైదరాబాద్- నీలగిరివార్త :** కేసులు అసలు సమస్యే కాదు. రైతు భరోసా విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజలకు వివరంగా చెప్పాలి. ఈ కేసుపై నేను పోరాడతాను. భారాస నేతలు కేసు గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. నేను తప్పు చేయలేదు.. ఎవరికీ భయపడను' అని పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో భారాస డైరీని ఆ కేటీఆర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు, నేతలు హాజరయ్యారు. అనంతరం పార్టీ నేతలను ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడారు. ఫార్ములా ఈరేసు కేసు గురించి నేను చూసుకుంటాను. ఏసీబీ కేసు పెద్ద విషయం కాదు. నా కేసుల గురించి ఆందోళన, ఇబ్బంది లేదు' అని అన్నారు. సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తానని తెలిపారు. ఈ రేసులో ఒక్క పైసా కూడా అవినీతి జరగలేదని వెల్లడించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు రైతు, ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. 2025లో బీఆర్ఎస్‌కు కొత్త కమిటీలు పూర్తి చేస్తామన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి కమిటీలు నియమిస్తామన్నారు. ఈఏడాది పార్టీ అధ్యక్షుడిని ఎన్నుకుంటామని తెలిపారు. జిల్లాల్లోనే పార్టీ క్యాడర్‌కు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. తెలంగాణ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్‌ను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రైతన్నకు జరుగుతోన్న మోసాన్ని ప్రజలకు వివరించాలని.. వె-ుత్తంగా 30 శాతం రుణమాఫీ మాత్రమే జరిగిందని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ '2001లో కేసీఆర్ పార్టీ పెట్టిన నాడు ఉన్న ఇబ్బందులతో పోల్చితే ఇప్పుడు ఉన్నవి పెద్దవి కాదు. ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ బిడ్డగా, ఆయన తయారు చేసిన సైనికుడిగా నేను ఎంతో ధైర్యంగా ఉంటా. తెలంగాణలో 90 లక్షల మంది మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తున్నట్లు ఢిల్లీ కాంగ్రెస్ నేతలు అబద్దాలు చెబుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ..

మిగతా 2వ పేజీలో...

## అద్దాల గదిలో!

- కెటిఆర్ విచారణకు హైకోర్టు ఆదేశం
- కెటిఆర్ వెంట లాయర్‌కు షరతులు
- కనుచూపు మేరలో ఉండేలా అనుమతి
- ఎసిబి విచారణకు సహకరించాలని సూచన

**హైదరాబాద్- నీలగిరివార్త :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురయ్యింది. ఎసిబి విచారణలో లాయర్‌ను అనుమతించేది లేదని స్పష్టం చేసింది. అయితే లాయర్ కనుచూపు మేరలో ఉండేలా మాత్రం హైకోర్టు అనుమతించింది. కేటీఆర్ వేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై బుధవారం మధ్యాహ్నం 4 గంటలకు ధర్మాసనం విచారణ చేపట్టింది. ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసు విచారణలో తనతోపాటు న్యాయవాది ఉండాలంటూ కేటీఆర్ కోరడాన్ని

మిగతా 2వ పేజీలో...



# బాబుకు భరోసా!

## చంద్రబాబు లక్ష్యాలకు అండగా ఉంటా : ప్రధాని మోదీ



- భుజంభుజం కలిపి అభివృద్ధి కోసం నడుస్తా
- ప్రజల ఆశలు,ఆశయాల సాధనకు మద్దతు ఇస్తా
- రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- 2047 నాటికి 2.5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం
- విశాఖపట్టణం బహిరంగ సభలో ప్రధాని మోడీ వెల్లడి



**విశాఖపట్నం- నీలగిరివార్త :** ముఖ్యమంత్రి చంద్రబాబు పెట్టుకున్న లక్ష్యాలకు తాము ఎప్పుడూ అండగా ఉంటామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రజల ఆశలు, ఆశయాల సాధనకు మద్దతుగా నిలుస్తామని మోదీ హామీ ఇచ్చారు.ఏపీలో రూ. 2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా విశాఖ ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. 'ఆంధ్రప్రదేశ్ ప్రజల ప్రేమ, అభిమానానికి కృతజ్ఞతలు. మీ ఆశీర్వాదంతో 60 ఏళ్ల తర్వాత తొలిసారి మేం మూడోసారి అధికారంలోకి వచ్చాం. రాష్ట్రానికి అన్ని రంగాల్లో మద్దతుగా నిలుస్తున్నాం. 2047 నాటికి 2.5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ రాష్ట్రంతో భుజం భుజం కలిపి నడుస్తాం. ఇవాళ తలపెట్టిన ప్రాజెక్టులు రాష్ట్ర వికాసానికి తోడ్పడతాయని మోడీ అన్నారు ఐటీ, టెక్నాలజీకి ఆంధ్రప్రదేశ్ ప్రధాన కేంద్రం కానుంది. ఈ ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధిని సరికొత్త శిఖరాలకు చేరుస్తాయి. 2030లోగా 5 మిలియన్ టన్నుల

మిగతా 2వ పేజీలో...

## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పెద్ద అడుగు

- డబుల్ ఇంజన్ సర్కార్‌తో ఇక పరుగులు
- గత ఐదేళ్ల పాలనలో ఎపిలో విధ్వంసం
- రైల్వేజోన్ సహా అనేక పరిశ్రమలకు శ్రీకారం
- ముంబై తరహాలో ఆర్థిక నగరంగా విశాఖ అభివృద్ధి
- ప్రపంచం మెచ్చే నాయకుడు ప్రధాని మోడీ
- ఇద్దరం కలసి ఎపి అభివృద్ధికి కృషి చేస్తాం
- విశాఖ బహిరంగ సభలో సిఎంచంద్రబాబు

2లో



## పాలనపై ప్రశ్నించినందుకే కేటీఆర్‌పై కేసులు

### రేవంత్‌కు తగిన గుణపాఠం చెప్తాం : హరీశ్‌రావు



**హైదరాబాద్- నీలగిరివార్త :** కాంగ్రెస్ పాలనపై నిత్యం నిలదీసినందుకే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. రాబోయే రోజుల్లో రేవంత్‌రెడ్డికి ఎలా గుణపాఠం చెప్పాలో మాకు తెలుసునని ఆయన అన్నారు. కేటీఆర్‌కు ఆపద వస్తే పార్టీ మె-ుత్తం అండగా నిలబడుతది అని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ డైరీ ఆవిష్కరణ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రాఫ్ దిగజారిపోతున్నది.. కాబట్టి ఇలాంటి కేసులు పెట్టి ప్రజలను డైవర్షన్ చేస్తున్నడు. కుట్రలో భాగంగానే కేటీఆర్‌పై అక్రమ కేసు పెట్టిండు. ప్రతి

మిగతా 2వ పేజీలో...



## అస్సాం బొగ్గుగనిలో చిక్కుకున్న 15 మంది కార్మికులు

### గని నుంచి ఒకరి మృతదేహం వెలికితీత

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** అస్సాంలోని డిమా హసావోలోని బొగ్గు గని నుంచి ఓ మృతదేహాన్ని వెలికి తీశారు. రెండు రోజుల క్రితం ఆ గనిలోకి నీరు ప్రవేశించింది. దీంతో దాంట్లో సుమారు 15 మంది కార్మికులు చిక్కుకున్నట్లు కంపెనీ వెల్లడించింది. నీటితో నిండిన గనిలోకి 21 పారా డ్రైవర్లు

మిగతా 2లో...

## స్పేస్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

### ఇస్రో కొత్త చీఫ్



**తిరువనంతపురం- నీలగిరివార్త:** ప్రముఖ రాకెట్ శాస్త్రవేత్త వీ నారాయణన్‌ను ఇస్రో చీఫ్‌గా నియమించిన విషయం తెలిసిందే. ఇస్రో చాలా విజయవంతమైన దశలో ఉన్నదని, చంద్రయాన్-4తో పాటు గగన్‌యాన్ మిషన్లు తమ ముందు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇస్రో చైర్మన్‌తో పాటు అంతరిక్ష శాఖ కార్యదర్శిగా నియమితుడైన సందర్భంగా వీ నారాయణన్ సంతోషం వ్యక్తం చేశారు. ఎంతో మంది గొప్ప శాస్త్రవేత్తల నాయకత్వంలో సంస్థ కీర్తిగాంచిందని, అలాంటి సంస్థలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇస్రో చాలా గొప్ప సంస్థ అని, గతంలో అనేక మంది గొప్ప నేతలు దీన్ని నడిపించారని, ఈ సంస్థలో భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఓ ప్రశ్నకు బదులిస్తూ.. తన నియామకం గురించి తొలుత ప్రధాన మంత్రి కార్యాలయం నుంచి ఫోన్ వచ్చినట్లు వీ నారాయణన్ చెప్పారు. ప్రధానియే అన్నీ డిసైడ్ చేస్తున్నారని, పీఎంవో తనను కాంటాక్ట్ అయ్యిందని, ప్రస్తుతం ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ కూడా తనకు ఫోన్ కాల్ చేశారని, కొత్త అపాయింట్మెంట్ గురించి చెప్పినట్లు ఆయన వెల్లడించారు. త్వరలో చేపట్టబోయే ఇస్రో ప్రాజెక్టుల గురించి మాట్లాడుతూ.. ఇస్రో చాలా కీలకమైన మిషన్లను చేపడుతున్నదని, ప్రస్తుతం ఇస్రో విజయవంతమైన దశలో వెళ్తోందన్నారు. చేపట్టబోయే ప్రాజెక్టుల గురించి వివరిస్తూ.. స్పేడెక్స్ మిషన్‌ను

మిగతా 2వ పేజీలో...

## కేఫ్ బీర్లు కరువు!

- తెలంగాణకు సరఫరా నిలిపివేత
- కంపెనీకి బకాయిలే కారణం



**హైదరాబాద్- నీలగిరివార్త :** ఇది బీర్ ప్రియులకు పెద్ద షాక్.. ముఖ్యంగా కింగ్ ఫిషర్ బీర్‌ప్రేమికులకు మింగుడు పడదు. తెలంగాణకు కింగ్ ఫిషర్ల బీర్ల సరఫరా నిలిపివేస్తున్నట్లు యునైటెడ్ బ్రూవరీస్ కంపెనీ స్పష్టం చేసింది. తెలంగాణ స్టేట్ బేవరేజ్ కార్పొరేషన్ లిమిటెడ్ బకాయిలు చెల్లించకపోవడంతో.. ఈ నిర్ణయం తీసుకున్నట్లు యూబీఎల్ ప్రకటించింది. తెలంగాణ ప్రభుత్వం బీర్ల ధరలను పెంచింది కానీ.. తయారీదారులకు చెల్లించే బేస్ ధరను

మిగతా 2వ పేజీలో...



## గ్రూప్-3 ప్రిలిమనరీ కీ విడుదల

- 12 వరకు అభ్యంతరాల స్వీకరణ
- మే 1 నుంచి కొత్త ఉద్యోగాలకు నోటిఫికేషన్లు
- టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం వెల్లడి

**హైదరాబాద్- నీలగిరివార్త :** రాష్ట్రంలో 1,365 ఉద్యోగ ఖాళీలకు నిర్వహించిన గ్రూప్ -3 పరీక్ష ప్రిలిమినరీ కీని టీజీపీఎస్సీ విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల్లో గతేడాది నవంబర్ 17, 18 తేదీల్లో ఈ పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. మొత్తం మూడు పేపర్లుగా నిర్వహించిన ఈ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా

మిగతా 2వ పేజీలో...

## రూ.2,600 కోట్లతో గ్రామీణ రహదారుల నిర్మాణం

- ప్రతి ఊరు నుంచి మండలం వరకు ఏర్పాటు
- సిఎం ఆదేశాలతో అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష



**హైదరాబాద్- నీలగిరివార్త :** రాష్ట్రంలో రూ. 2,600 కోట్లతో గ్రామీణ రహదారుల నిర్మాణం చేపడుతున్నామని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి ఆవాసం నుంచి గ్రామపంచాయతీ, అక్కడ నుంచి మండలానికి, జిల్లా కేంద్రానికి రహదారులు నిర్మిస్తున్నామని చెప్పారు. సరైన రహదారి సౌకర్యాలు లేక పోవడమే పల్లెల వెనకబాటుకి కారణమని ప్రభుత్వం పెద్ద ఎత్తున రోడ్ల నిర్మాణాన్ని చేపడుతోందని అన్నారు. ఎర్రమంజిలోని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ కార్యాలయంలో రూరల్ ఇంజనీర్లతో మంత్రి సీతక్క బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, ఇంజనీర్ ఇన్ చీఫ్ కనక రత్నం, చీఫ్ ఇంజనీర్లు, సీఈలు, ఈఈలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రోడ్ల నిర్వహణ కోసం రూ. 1600 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ఇందుకు అనుగుణంగా రూరల్ ఇంజనీర్లు కార్యాచరణ సిద్ధం చేయాలని, కొత్త రహదారుల నిర్మాణ అంచనాలు పక్కాగా ఉండాలని సూచించారు. ఇష్టా రీతినా అంచనాలను సవరించొద్దని తెలిపారు. 30 మెట్రిక్ టన్నుల వాహనాలు నడిచేలా రోడ్ల సామర్థ్యాన్ని మెరుగుపరచాలని అన్నారు. ఇంజనీర్లే ఈ దేశ నిర్మాతలని అన్న మంత్రి మోక్షగుండం విశ్వేశ్వరయ్య, కాకతీయుల కాలం నాడు కట్టిన కట్టడాలు ఇంకా పటిష్టంగా ఉన్నాయని గుర్తు చేశారు. అదే రీతిన గ్రామీణ ప్రాంతాల్లోని ఇంజనీర్లు కట్టే నిర్మాణాలు 10 తరాలు ఉండేవిధంగా చూడాలని పేర్కొన్నారు. మహానగరాల్లో రోడ్లు మెరిసినట్టుగానే

మిగతా 2వ పేజీలో...




## వ్యాపార దృష్టితో చూడొద్దు

### ప్రైవేట్ విద్యాసంస్థలకు మంత్రి పొన్నం హితవు

**హైదరాబాద్- నీలగిరివార్త :** ప్రైవేటు విద్యా సంస్థలు వ్యాపార దృష్టితో కాకుండా, భావి భారత పౌరులను తీర్చి దిద్దాలనే లక్ష్యంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. తెలంగాణ రికాగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ జనరల్ బాడీ మీటింగ్ లో పాల్గొన్న మంత్రి.. విద్యార్థులను తీర్చిదిద్దడంలో ప్రైవేటు విద్యా సంస్థల పాత్ర కీలకమని అన్నారు. ప్రభుత్వ,

మిగతా 2వ పేజీలో...

## పుష్పలో అదనపు సన్నివేశాల విడుదల

### సాంకేతిక కారణాలతో 17కు వాయిదా



**హైదరాబాద్- నీలగిరివార్త :** కొన్ని అదనపు సన్నివేశాలతో కూడిన 'పుష్ప 2' రీలోడెడ్ వెర్షన్‌ను విడుదల చేయాల్సి ఉన్నా...అనివార్య కారణాల వల్ల వాయిదా వేసినట్టు చిత్ర బృందం వెల్లడించింది. సంబంధిత కంటెంట్ విషయంలో సాంకేతిక కారణాల వల్ల ఆలస్యమవుతోందని తెలిపింది. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టు పెట్టింది. ఈ నెల 17 నుంచి కొత్త సన్నివేశాలతో కూడిన సినిమాని చూడొచ్చని పేర్కొంది. ప్రస్తుతం థియేటర్లలో ప్రదర్శితమవుతున్న చిత్రానికి అదనంగా 20 నిమిషాల నిడివి గల సన్నివేశాలను జోడిస్తున్నామని, ఈ నెల 11 నుంచి చూడొచ్చని మంగళవారం ప్రకటన వెలువడిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం 'పుష్ప 2' నిడివి 3 గంటల 20 నిమిషాల 38 సెకన్లు ఉండగా.. దానికి ఇంకా 20 నిమిషాల సీన్స్ యాడ్ చేస్తే, 3 గంటల 40 నిమిషాలు దాటిపోతుంది. అంటే ఇంటర్వెల్‌తో కలిపి దాదాపు 4 గంటల పాటు 'పుష్ప' ప్రపంచంలో ప్రేక్షకుడు ఉంటాడు. మరోవైపు, ఈ చిత్రం ఇప్పటికే సరికొత్త రికార్డులను క్రియేట్ చేసింది. రూ. 1000 కోట్లకుపైగా వసూళ్ళ

మిగతా 2వ పేజీలో...



వెంకటేశ్వరరావుకు అవార్డ్ ను ప్రధానం చేస్తున్న డా"మద్దిశెట్టి

# జాతీయ కళారత్నం అవార్డు గ్రహీత నెల్లుట్ల వెంకటేశ్వరరావు

- విశ్వహిందు పరిషత్ మహాసంఘ్ ఇంచార్జ్ డా.మద్ది శెట్టి సామేలు చేతుల మీదుగా
- కార్యనిర్వహకులుగా ఠాగూర్ గ్రంథాలయంలో జాతీయ చైర్మన్ డా.యు.వి.రత్నం, డా.ధనాసి ఉషారాణి
- తె.క.సా. సేవా సంస్థ సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా నెల్లుట్ల వెంకటేశ్వరరావు నియామకం

**బ్యూరో ఇంచార్జ్ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త :** తెలుగు కళారత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో జానపద సంక్రాంతి జాతీయ కవి సమ్మేళనంలో భాగంగా ఈ నెల 5వ తేదిన విజయవాడలో ఠాగూర్ గ్రంథాలయంలో జాతీయ చైర్మన్ " డా.యు.వి.రత్నం " మరియు ప్రోగ్రాం డైరెక్టర్ " డా.ధనాసి ఉషారాణి " ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలుగు రాష్ట్రాల విశ్వ హిందు పరిషత్ మహా సంఘ్ ఇంచార్జ్ " డా.మద్దిశెట్టి సామేలు "చేతులమీదుగా " నెల్లుట్ల వెంకటేశ్వరరావు "కు జాతీయ సంక్రాంతి కళారత్నం అవార్డు అందజేసి ఘనంగా సత్కరించి ప్రశంసాపత్రన్ని అందించడం జరిగింది.అదేవిధంగా తెలుగు కళారత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ తరుపున సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా నెల్లుట్ల వెంకటేశ్వరరావును నియమిస్తు చైర్మన్ డా. యు.వి.రత్నం మరియు డైరెక్టర్ డా.ధనాసి ఉషారాణి నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాధవాచారి,విశ్వామిత్ర ప్రసాద్ శేషగిరిరావు పలువురు స్నేహితులు శ్రే-యోభిలాషులు అభినందనలు తెలిపారు.

# నైనాల నాగవేణి వ్యక్తిత్వం నేటితరానికి స్ఫూర్తిదాయకం : విజయ్ కుమార్

- ప్రేమకు ప్రతిరూపం మా అమ్మ : విజయ శ్రీ
- ఓర్పు, సహనానికి చిరునామా నైనాల నాగవేణి : ఎన్నారై శీలం.రాజా
- మామిడికుదురులో నైనాల నాగవేణి సంస్మరణ సభలో పాల్గొన్న ప్రముఖులు

**బ్యూరో ఇంచార్జ్ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) :** నీలగిరి వార్త



" నైనాల నాగవేణి " వ్యక్తిత్వం నేటితరానికి స్ఫూర్తిదాయకం సంస్మరణ సభలో లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ " నైనాల నాగవేణి " వ్యక్తిత్వం స్ఫూర్తిదాయక మని లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ కొనియాడారు. ఆయన సతీమణి విజయశ్రీ కన్నతల్లి " నైనాల నాగవేణి " గత నెల 23న మరణించారు.బుధవారం నాడు ఆమె సంస్మరణ సభ మామిడికుదురు గ్రామంలో ఏర్పాటు చేశారు.ఈ సంస్మరణ కార్యక్రమంలో విజయ్‌కుమార్ దంపతులు,బంధుమిత్రులు పాల్గొని నాగవేణి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆమె సేవలను, స్మృతులను విజయ్ కుమార్ దంపతులతో పాటుగా ప్రముఖులు స్మరించుకున్నారు.కుటుంబ సభ్యులకు ఎప్పుడు కష్టం వచ్చినా నాగవేణి అండగా నిలబడ్డారని గుర్తు చేసుకున్నారు.సామాన్య కుటుంబంలో పుట్టి తమ పిల్లలను అత్యున్నత స్థాయికి ఎదిగేలా కృషి చేశారని,ఎంతో మందిలో స్ఫూర్తి నింపారని కొనియాడారు.ఈ సందర్భంగా విజయశ్రీ తన తల్లి నయనాల నాగవేణితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.మా అమ్మ నాగవేణి ప్రేమకు ప్రతిరూపమన్నారు.ఆమె ఓర్పు,సహనానికి చిరునామాగా నిలిచారని చెప్పారు.క్రమశిక్షణకు మారుపేరు అని తెలిపారు.మమ్మల్ని నవ మాసాలు మోసి,కని,పెంచడమే కాదు..మాకు విద్యాబుద్ధులు నేర్పించిన తొలి గురువు అమ్మ న్నే కదాన్నారు.మా ఉన్నత స్థితికి అమ్మే కారణమని,ఆమె రుణం ఎప్పటికీ తీర్చుకోలేమన్నారు.అమ్మ అకాల మరణం మమ్మల్ని దుఃఖసాగరంలో నింపిదని,ఆ పుణ్యాత్మురాలి మధుర జ్ఞాపకాలు ఎప్పటికీ మా మదిలో రపురాని జ్ఞాపకాలుగా నిలిచిపోతాయన్నారు.మాపై చల్లని దీవెనలు కురిపించి..నాన్న చెంత సేద తీరుతుందని విశ్వసిస్తున్నామని విజయశ్రీ పేర్కొన్నారు.

# పాలనపై ప్రశ్నించినందుకే కేటీఆర్‌పై కేసులు

మొదటిపేజీ తరువాయి..

నాయకుడికి, కార్యకర్తకు ఆపదొస్తే బీఆర్ఎస్ ఎట్లా నిలబడ్డదో, పార్టీ మొత్తం కేటీఆర్ వెంట ఉంటది. లగచర్ల గిరిజన రైతుల కోసం కేటీఆర్ ఎంతో కష్టపడ్డారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంటుగా అండగా నిలబడి, న్యాయం చేశాడు అని హరీశ్‌రావు తెలిపారు. ఈ ఏడాది కాలంలో ఏం చేసినవు నాయనా నువ్వు, పబ్లిక్ అటెన్షన్ డైవర్షన్ తప్ప అని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. కేటీఆర్ మీద అక్రమ కేసు పెట్టి, అన్యాయంగా ఇరికించే ప్రయత్నం చేసి, పబ్లిక్ అటెన్షన్ డైవర్షన్ చేస్తున్నవ్. లగచర్ల రైతులను అరెస్టు చేసి, 15 రోజులు డైవర్షన్ చేసినవు. అల్లు అర్జున్ పేరు మీద డైవర్షన్ టాక్టిక్స్ చేసినవు. దానికంటే ముందు తెలంగాణ తల్లి విగ్రహం మార్చి అదో 15 రోజులు డైవర్షన్. టీఎస్‌ను టీజీగా మారుస్తున్నా అని ఒక డైవర్షన్ టాక్టిక్స్. తెలంగాణ ఎంబ్లమ్ మారుస్తున్నా అని చెప్పి డైవర్షన్ టాక్టిక్స్. ఇవి తప్ప నువ్వు ప్రజలకు చేసిందేమైనా ఉన్నదా? నువ్విచ్చిన హామీలు అమలు చేసిందేమన్నా ఉన్నదా? కేసీఆర్ పెట్టిన సంక్షేమ పథకాల పరిస్థితి ఏమైంది? అని హరీశ్‌రావు నిలదీశారు. కేసీఆర్ కిట్లు బంద్ అయిపోయినయి, న్యూట్రిషన్ కిట్లు బంద్ అయిపోయినయి. బతుకమ్మ చీరెలు బంద్ అయిపోయినయి, రైతుబంధు బందయిపోయింది, బీసీ బంధు బందయిపోయింది, దళిత బంధు బందయిపోయింది. ఉన్న పథకాలు బందు పెట్టుడు తప్ప నువ్వు కొత్తగా తెచ్చిందేమన్నా ఉన్నదా? రైతు భరోసా అన్నవు, అపుడేమో ఎకరానికి 15 వేలు ఇస్త అన్నవు. పార్లమెంటు ఎన్నికలకు ముందు ఒక్క పంటకు ఎకరాకు 5 వేలే ఇచ్చినవు. వానాకాలం ఎగ్గొట్టినవు. మళ్లీ ఇపుడు స్థానిక సంస్థల ఎన్నికలున్నయి గనుక మల్లొక్కసారి రైతుబంధు వేస్తాడు, తర్వాత ఎగ్గొడుతడు ఈ ఎగవేతల రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు.

# కుంభమేళాకు శ్రీవారి కళ్యాణరథం

**తిరుమల- నీలగిరివార్త :** తిరుమల శ్రీవారి ఆలయం వద్ద నుంచి ప్రయాగ్ రాజ్ కుంభమేళాకు శ్రీవారి కళ్యాణరథం బయలుదేరింది. కల్యాణ రథంకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు , అదనపు ఈవో వెంకయ్య చౌదరి జెండా ఊపి ప్రయాగ్‌రాజ్‌కు కళ్యాణరథాన్ని పంపారు. ఈ సందర్భంగా అదనపు ఈవో వెంకయ్య చౌదరి మాట్లాడుతూ మహా కుంభ మేళా నేపథ్యంలో యూపీలోని ప్రయాగ్ రాజ్‌లో 2.5 ఎకరాల్లో శ్రీవారి నమూన ఆలయాన్ని ఏర్పాటు చేశామని, ఈ నెల 13వ తేదీ నుండి ఫిబ్రవరి 26వ తేదీ వరకు భక్తులకు స్వామి వారి దర్శనం కల్పిస్తామని అన్నారు. నమూనా ఆలయంలో స్వామి వారికీ నిత్య కైంకర్యాలు నిర్వహిస్తామని, జనవరి 18, 26, ఫిబ్రవరి 3,12వ తేదీల్లో శ్రీవారికీ ప్రత్యేక కళ్యాణోత్సవ సేవను నిర్వహిస్తామన్నారు.

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పెద్ద అడుగు

- డబుల్ ఇంజన్ సర్కార్‌తో ఇక పరుగులు
- గత ఐదేళ్ల పాలనలో ఎపిలో విధ్వంసం
- రైల్వేజోన్ సహా అనేక పరిశ్రమలకు శ్రీకారం
- ముంబై తరహాలో ఆర్థిక నగరంగా విశాఖ అభివృద్ధి
- ప్రపంచం మెచ్చే నాయకుడు ప్రధాని మోడీ
- ఇద్దరం కలసి ఎపి అభివృద్ధికి కృషి చేస్తాం
- విశాఖ బహిరంగ సభలో సిఎంచంద్రబాబు



బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పెద్ద అడుగు పడిందని, డబుల్ ఇంజన్ సర్కార్‌తో అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత ఎపిలో అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. అయితే గత ఐదేళ్ల విధ్వంస పాలనతో ఎపి ఎంతగానో నష్టపోయిందన్నారు. ప్రజలు ఆశీర్వదిస్తేనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. విశాఖలో ప్రధాని సమక్షంలో అనేక కార్యక్రమాలకు శంకుస్థాపన జరిగిన సందర్భంగా జరిగిన సభలో సిఎంచంద్రబాబు మాట్లాడారు. ప్రపంచం మెచ్చే ఏకైక నాయకుడు ప్రధాని మోదీ అని సీఎం చంద్రబాబు అన్నారు. ఏపీలో రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రా-జెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు. 'ఏపీలో ఎన్డీఏ కూటమి 93 శాతం స్ట్రైక్ రేట్‌తో ఘన విజయం సాధించింది. భవిష్యత్తులోనూ ఈ కాంబినేషన్ కొనసాగుతుంది, దేశ రాజకీయాల్లో మోదీ ప్రధానిగా ఉంటారు. దిల్లీ ఎన్నికల్లోనూ ఎన్డీఏ గెలుస్తుంది.. రాసి పెట్టుకోండి. పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు మోదీ కృషి చేస్తున్నారు. సంక్షేమం, అభివృద్ధి, సంస్కరణలు, సుపరిపాలన.. మోదీ నినాదాలు. దేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా మార్చేందుకు మేకిన్ ఇండియా తెచ్చారు. స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా, గతిశక్తి తెచ్చారు. దేశానికి ఆర్థిక రాజధానిగా ముంబయి ఎలా ఉందో.. ఏపీకి విశాఖ అలాంటి ఆర్థిక నగరం' అని చంద్రబాబు వివరించారు. 'మోదీని స్ఫూర్తిగా తీసుకొని నిత్యం ముందుకెళ్తాం. త్వరలో అమరావతికి రావాలని ప్రధానిని కోరుతున్నా. నదుల అనుసంధానం మా లక్ష్యం.. అందుకు కేంద్రం సాయం కావాలి. మోదీ కార్యక్రమాల వల్ల దేశం అభివృద్ధిలో దూసుకుపోతోంది. 2047 నాటికి ప్రపంచంలోనే మొదటి లేదా రెండో స్థానంలో ఉంటాం. రాష్ట్ర విభజన తర్వాత అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నాం. కేంద్రం సాయంతో నిలదొక్కుకున్నాం.. ముందుకెళ్తున్నాం. సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేసే బాధ్యత మాది. కేంద్రం అండతో రాష్ట్రంలో పెట్టుబడులు ఊపందుకున్నాయి. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి.. కూటమి ప్రభుత్వ లక్ష్యం అని చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో 20లక్షల ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత మాది. కొప్పర్తి, ఓర్వకల్లు.. పారిశ్రామిక ప్రాంతాలుగా మారుతున్నాయి. అరకు కాఫీని మోదీ బాగా ప్రచారం చేస్తున్నారు. ఏ సమస్య చెప్పినా ఆయన వెంటనే అర్థం చేసుకుంటారు. వెంటనే పనులు జరిగేలా చొరవ చూపిస్తారు. గతంలో ఏ ప్రధాని కూడా ఇంతలా చొరవ చూపలేదు. మన దేశానికి సరైన సమ-యంలో సరైన ప్రధాని ఉన్నారు' అని చంద్రబాబు కొనియాడారు. అంతకుముందు ప్రధాని మోడీకి సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విశాఖ నగరంలో ఏర్పాటు చేసిన రోడ్ షో అదిరిపోయిందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. నగరంలో ఏర్పాటు చేసిన సభకు వచ్చిన ప్రజలను చూస్తుంటే ఎక్కడ లేని ఉత్సాహం వస్తోందని చంద్రబాబు తెలిపారు. విశాఖ సభకు హాజరైన ప్రతి ఒక్కరికీ పేరుపేరున నమస్కారాలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. సభకు విచ్చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, గవర్నర్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఎక్కడికెళ్లినా ప్రధాన మంత్రిపై ప్రజలు నమ్మకం చూపిస్తున్నారని ముఖ్యమంత్రి చెప్పారు. దేశ ప్రజలకు మోదీపై నమ్మకం, విశ్వాసం ఉందని ఆయన తెలిపారు. ప్రధాన మంత్రి చేతులమీదుగా రూ.2.08,545 కోట్ల పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసినట్లు చెప్పుకొచ్చారు.

# కేసులు సమస్యే కాదు

మొదటిపేజీ తరువాయి..

ఆనాడు డైరీ ఆవిష్కరణలు ఉద్యమ కేంద్రాలుగా ఉండేవని... నేటి డైరీ ఆవిష్కరణ తిరిగి బీఆర్ఎస్‌ను అధికారంలోకి వచ్చేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. రేవంత్ రెడ్డి సంవత్సర కాలంగా చేసింది ఎగవేతలు, కేసులే అని వ్యాఖ్యలు చేశారు. ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి అంటూ ఎద్దేవా చేశారు. డైవర్షన్‌లు తప్ప రేవంత్ రెడ్డి చేసింది ఏమిలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే రైతు భరోసా వేస్తారని ఆరోపించారు. అధికారంలోకి రాగానే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెన్షన్‌లు పెంచిందన్నారు. ఎవరు ప్రశ్నిస్తే వాళ్ళ మీద కేసులు పెట్టి అణిచివేసే ప్రయత్నం చేస్తున్నారు అంటూ ముఖ్యమంత్రిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి భూములకు ఆర-ంలైన్ల రోడ్లు వేసుకుంటున్నారని.. అప్పులపై అసెంబ్లీలోనే ప్రభుత్వం నోరు మూయించామన్నారు. లగచర్ల రైతులకు అండగా కేటీఆర్ నిలబడ్డారని.. కేటీఆర్ ఉద్యమకారుడు, కార్యకర్తే అని తెలిపారు. ఆయనకు ఆపద వస్తే పార్టీ



అంతా అండగా ఉండాలని కోరారు. కేటీఆర్‌పై అక్రమ కేసు పెట్టి అన్యాయంగా ఇరికించే ప్రయత్నం చేస్తున్నారు. దృష్టి మళ్లింపు తప్ప ప్రజలకు రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఒక్కసారి రైతు భరోసా ఇచ్చి మళ్లీ ఎగ్గొడతారు. ఢిల్లీకి కమీషన్లు పంపేందుకు డబ్బులు ఉన్నాయి కానీ... పేదలకు ఇవ్వడానికి డబ్బులు లేవంటున్నారు. ప్రశ్నించినందుకే కేటీఆర్‌పై అక్రమ కేసులు పెడుతున్నారని హరీశ్‌రావు అన్నారు.

# వ్యాపార దృష్టితో చూడొద్దు

మొదటిపేజీ తరువాయి..

ప్రైవేటు విద్యా సంస్థలు సమాంతరంగా పనిచేసినపుడే మంచి ఫలితాలు వస్తాయన్నారు. రాష్ట్రంలో 60 శాతం విద్యార్థులు ప్రైవేటు సంస్థలల్లోనే చదువుతున్నారని, వ్యాపర దృష్టితో కాకుండా విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చాలనే లక్ష్యంతో పనిచేయాలని సూచిం చారు. తెలంగాణలో నాణ్యమైన విద్యను అందించేందుకు అందించేందుకు అందరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

# పుష్పలో అదనపు సన్నివేశాల విడుదల

మొదటిపేజీ తరువాయి..

సాధించిన భారతీయ చిత్రాల జాబితాలో రెండో స్థానంలో, తెలుగు సినిమాల లిస్ట్‌లో ప్రథమ స్థానంలోకి వచ్చింది. 'దంగల్' (రూ. 2 వేల కోట్లకుపైగా) తర్వాత ఇప్పటి వరకూ రెండో ప్లేస్‌లో ఉన్న 'బాహుబలి 2' (రూ.1810 కోట్లు)ను రికార్డును బ్రేక్ చేసింది. 32 రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ.1831 కోట్లు (గ్రాస్) రాబట్టింది.

# బాబుకు భరోసా!

మొదటిపేజీ తరువాయి..

గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి మా లక్ష్యం. దేశంలో 2 గ్రీన్ హైడ్రోజన్ హబ్‌లు వస్తుంటే.. దానిలో ఒకటి విశాఖకు కేటాయించాం. గ్రీన్ హైడ్రోజన్ హబ్ ద్వారా ఎంతో మందికి ఉపాధి లభిస్తుందని భరోసా ఇచ్చారు. 'నక్కపల్లిలో బల్క్‌డ్రగ్ పార్కుకు శంకుస్థాపన చేశాం. కేవలం 3 రాష్ట్రాల్లోనే ఇలాంటి పార్కులు వస్తున్నాయి. చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌లో క్రిస్ సిటీ భాగం అవుతుంది. ఇప్పటికే శ్రీసిటీ ద్వారా ఏపీలో తయారీరంగం ఊపందుకుంది. దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు పునాదిరాయి వేశాం. రాష్ట్ర అభివృద్ధిలో రైల్వే జోన్ కీలకం కానుంది. రైల్వే జోన్ ద్వారా రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతుంది. రైల్వే జోన్ వల్ల వ్యవసాయ, పర్యాటక రంగాలు ఊపందుకుంటాయి. రాష్ట్రంలో ఇప్పటికే 7 వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. అమృత్ భారత్ కింద ఏపీలోని 70కి పైగా రైల్వేస్టేషన్లు ఆధునికీకరణ చేపట్టాం' అని ప్రధాని మోడీ వివరించారు. మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించారు. ఈ క్రమంలో నేడు విశాఖపట్నంలో రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో మాట్లాడిన ప్రధాని తన అభిమానాన్ని చూపించే అవకాశం ఇప్పుడు వచ్చిందని పేర్కొన్నారు. తెలుగులో ప్రసంగం మొదలు పెట్టిన ప్రధాని మోదీ.. ఆంధ్ర ప్రజల ప్రేమ, అభిమానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఐదేళ్ల తర్వాత ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. చంద్రబాబు స్పీచ్‌తో సిక్సర్ కొట్టారని పేర్కొన్నారు. 60 ఏళ్ల తర్వాత దేశంలో మూడోసారి ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని మోదీ గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో చంద్రబాబు లక్ష్యాలకు మేం ఎప్పుడూ అండగా ఉంటామని ప్రధాని అన్నారు. ఏపీ ప్రజల ఆశలు, ఆశయాలకు మద్దతుగా నిలుస్తామని చెప్పారు. ఏపీకి అన్ని రంగాల్లో మద్దతుగా నిలుస్తున్నామని, ఏపీతో భుజం భుజం కలిపి నడుస్తామని మోదీ పేర్కొన్నారు. ఇవాళ తలపెట్టిన ప్రాజెక్టులు రాష్ట్ర వికాసానికి తోడ్పడతాయని ప్రధాని వెల్లడించారు. దీంతోపాటు ఐటీ, టెక్నాలజీకి ఏపీ ప్రధాన కేంద్రం కానుందని ప్రధాని మోదీ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టులు ఏపీ అభివృద్ధిని సరికొత్త శిఖరాలకు చేరుస్తా-యని ప్రధాని మోదీ అన్నారు. 2030లోగా 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయడమే మా లక్ష్యమని ప్రధాని తెలిపారు. నవయుగ పట్టణీకరణకు ఏపీ సాక్ష్యంగా మారబోతోందని ఈ సందర్భంగా మోదీ చెప్పారు.

# గ్రూప్-3 ప్రిలిమనరీ కీ విడుదల

మొదటిపేజీ తరువాయి..

5.36లక్షమంది దరఖాస్తు చేసుకోగా.. 2,69,483 మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. గ్రూప్ 3 ప్రిలిమినరీ కీపై జనవరి 12 సాయంత్రం 5గంటల వరకు అభ్యంతరాలు స్వీకరించనున్నారు. ఇంగ్లిష్ లోనే అభ్యంతరాలను తెలపాలని, అభ్యర్థులు లేవ-నెత్తిన అంశాలకు సంబంధించిన ఆధారాల కాపీలను ఆన్‌లైన్‌లో సబ్‌మిట్ చేయాలని సూచిం చారు. ఈ-మెయిల్, వ్యక్తిగతంగా వెళ్లి సమర్పించ డాన్ని ఎట్టిపరిస్థితుల్లో అనుమతించబోమని స్పష్టంచే శారు. ఇదిలావుంటే మే 1నుంచి కొత్త ఉద్యోగా లకు నోటిఫికేషన్లు విడుదల చేస్తామని టీజీపీఎస్సీ వెల్లడించింది. మార్చి 31లోగా ఉద్యోగ ఖాళీల వివరాలను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు పేర్కొంది. ఖాళీల ప్రకారం నోటిఫికేషన్ల జారీపై ఏప్రిల్‌లో కసరత్తు చేస్తామని తెలిపింది. కొత్త నోటిఫికేషన్లు ఇచ్చి 6-8 నెలల్లో భర్తీ ప్రక్రియను పూర్తి చేస్తామని కమిషన్ ప్రకటించింది. గురువారం గ్రూప్-3 'కీ' విడుదల చేయనుంది. రెండ్రోజుల్లో గ్రూప్-2 'కీ' విడుదల చేయనున్నట్లుటీజీపీఎస్సీ తెలిపింది. షెడ్యూల్ ప్రకారం ఫలితాలు వచ్చేలా పని చేస్తున్నామని టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు. ఈనెల 11, 12 తేదీల్లో బెంగళూరులో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల సదస్సు ఉంటుందని, ఉద్యోగ పరీక్షల విధానాలపై సదస్సులో చర్చించనున్నట్లు చెప్పారు.

# ఆరోగ్య సింగరేణికి అవార్డ్





కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్న సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :** కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ అధ్యక్షతన న్యూ ఢిల్లీలో మంగళవారం రాత్రి నిర్వహించిన చింతన్ శివిర్ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదిగా సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ అవార్డును అందుకున్నారు. విజ్ఞాన్ భవన్ వేదికగా జరిగిన ఈ కార్యక్రమంలో జి.కిషన్ రెడ్డి అధ్యక్షతన యం ఓ యస్ సతీష్ చంద్ర దూబే, వి ఎల్ కాంతారావు ఐ ఏ ఎస్, ఇతర కార్యదర్శిలు పాల్గొన్నారు. గత ఏడాది అక్టోబర్ లో నెల రోజుల పాటు కోల్ ఇండియా వ్యాప్తంగా స్పెషల్ క్యాంపెన్ 4.0 కార్యక్రమాలు జరిగాయి. అందులో భాగంగా పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన సింగరేణి సంస్థ కోల్ బెల్ట్ వ్యాప్తంగా 216 పరిసరాలను అత్యధికంగా శుభ్రపరిచి రికార్డ్ నెలకొలిపింది. పరిసరాల పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ ఎక్కువ సంఖ్యలో ప్రదేశాలను పరిశుభ్రం చేయడంతో సింగరేణి కాలరీస్ కు జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కడం పట్ల బెల్ట్ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అవార్డ్ అందుకున్న సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ మంగళవారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ వేదికగా మాట్లాడారు. దేశ ఇంధన అవసరాలకు బొగ్గు ఎంత అవసరమో, ఆరోగ్య భారతావనికి పరిశుభ్రత అంతే అవసరమన్నారు. సింగరేణి పరిశుభ్రతకు పెద్దపీట వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్, బొగ్గు శాఖ అదనపు కార్యదర్శులు రూపేందర్ బ్రార్, శ్రీమతి విస్మితా తేజ్, సింగరేణి జీఎం బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అద్దాల గదిలో!

మొదటిపేజీ తరువాయి..

కోర్టు ఆక్షేపించింది. కేటీఆర్‌తోపాటు లాయర్ ఉండేందుకు హైకోర్టు నిరాకరించింది. విచారణ సమయంలో లాయర్‌తో కలిసి కూర్చునే అవకాశం లేదని తేల్చి చెప్పింది. సీసీ టీవీ పర్యవేక్షణ లేదా కేటీఆర్ కనిపించేంత దూరంలో న్యాయవాది ఉండేందుకు అనుమతి ఇచ్చింది. ఏసీబీ అధికారులు విచారణ చేస్తున్నప్పుడు న్యాయవాది రాంచందర్‌రావు విజిబుల్ డిస్టెన్స్‌లో ఉండేందుకు హైకోర్టు అంగీకరించింది. నేరుగా కేటీఆర్ పక్కన విచారణలో పాల్గొనేందుకు నిరాకరించింది. రేపు ఏసీబీ అధికారుల ఎదుట విచారణకు హాజరుకావాలని కేటీఆర్‌కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. విచారణపై అభ్యంతరాలు ఉంటే మళ్లీ కోర్టుకు రావొచ్చని తెలిపింది. విచారణ సందర్భంగా న్యాయమూర్తికి కేటీఆర్ వెంట వెళ్లే లాయర్ పేరును న్యాయవాది ప్రభాకర్ రావు తెలిపారు. కేటీఆర్ వెంట మాజీ అడ్వకేట్ జనరల్ జె రామచంద్రరావు వెళ్తారని న్యాయమూర్తికి తెలిపారు.
కేటీఆర్‌కు కనిపించే దూరంలో న్యాయవాది ఉంటారని జడ్జి చెప్పారు. కేటీఆర్‌ను ఒక గదిలో, లాయర్‌ను ఒక గదిలో కూర్చోబెట్టి.. విచారణ కనిపించేలా చర్యలు తీసుకోవాలని కోర్టు ఏఏజీకి సూచించింది. లైబ్రరీ విండో నుంచి కేటీఆర్ విచారణను చూడొచ్చని ఏఏజీ కోర్టుకు తెలిపారు. ఇక కేటీఆర్ విచారణను ఆడియో, వీడియో రికార్డు చేయాలని ఆయన తరపు న్యాయవాది కోర్టును కోరారు. ఇందుకు హైకోర్టు నిరాకరించింది. సీసీటీవీ పర్యవేక్షణలో కేటీఆర్‌ను విచారించాలని కోర్టు ఆదేశించింది.

# అస్సాం బొగ్గుగనిలో ...

మొదటిపేజీ తరువాయి..

గాలింపు కోసం వెళ్లారు. గని దిగువ భాగం నుంచి ఓ మృతదేహాన్ని తీసుకు వచ్చారు. నేవీ, ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ దళాలు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగిస్తున్నాయి. విశాఖపట్టణంకు చెందిన డైవర్లు అక్కడకు చేరుకున్నారు. ఆపరేషన్‌కు ముందు రెక్కీ నిర్వహించి ఆ తర్వాత క్వారీలోకి ఎంటరయ్యారు. గని నుంచి నీటిని తొవ్వేందుకు ఎస్డీఆర్ఎఫ్ డీవాటర్ పంపులను తీసుకువస్తోంది. కుంభీగ్రామ్ నుంచి కూడా ఎంఐ17 హెలికాప్టర్ ద్వారా ఓఎన్జీసీ వాటర్ పైపులను తీసుకువస్తున్నారు. కేంద్ర గనుల శాఖ మంత్రి జీ కిషన్ రెడ్డితో మాట్లాడినట్లు సీఎం హిమంత బిశ్వ శర్మ తెలిపారు. కోల్ ఇండియాకు చెందిన సిబ్బంది.. రెస్క్యూ ఆపరేషన్‌కు రానున్నట్లు మంత్రి తెలిపారు. క్వారీలో నీరు వంద ఫీట్లకు చేరుకున్నది. సుమారు 340 ఫీట్ల లోతులో ఉన్న క్వారీలో కార్మికులు చిక్కుకున్నట్లు తెలుస్తోంది. కార్మికుల పేర్లను కూడా రిలీజ్ చేశారు.అక్రమ రీతిలో గని నిర్వహిస్తున్నట్లు గుర్తించామని సీఎం హిమంత బిశ్వ శర్మ తెలిపారు. ఈ కేసులో ఓ వ్యక్తిని అరెస్టు చేసినట్లు పోలీసులు చెప్పారు. ఉమ్రాంగ్సో పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.



# బెల్లం వేడుకల్లో బిఆరెస్ బలగం

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :** మందమర్రి పట్టణంలోని టి.బి.జి.కె.యస్, అలాగే బి.ఆర్.ఎస్ యువ నేత బెల్లం అశోక్ గృహంలో బుధవారం జరిగిన అకిరా నందన్ జన్మదిన వేడుకల్లో పట్టణ భారత్ రాష్ట్ర సమితి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్మికుడిగా, యువ నేతగా పేరున్న అశోక్ సి.ఐ.ఎస్.ఎఫ్ కాలనిలోని స్థానికులకు అండగా ఉంటూ బాసటగా నిలుస్తున్నారు. కాగా అశోక్ స్వగృహంలో జరిగిన వేడుకల్లో రాజకీయాలకు అతీతంగా పెద్ద సంఖ్యలో వివిధపార్టీల, యూనియన్ ల నాయకులు పాల్గొని అకిరాను ఆశీర్వదించారు. ఈ వేడుకలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థి యువజన నాయకులు జంగిల్ రవీందర్, మేడిపల్లి సంపత్, ఈశ్వర్, పల్లె నర్సింహులు, శివ, బొరిగం వెంకటేష్, బట్టు రాజ్ కుమార్, కనకం రవీందర్, మాధవ్ రెడ్డి, తోట సురేందర్, అరుణ్, ముస్తఫా, శ్రీకాంత్, సాగర్, రతన్, సాయి, బన్ను రాజశేఖర్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



# సిఎం రేవంత్‌తో పుల్లెల గోపీచంద్ భేటీ

క్రీడాభివృద్ధికి సహకారం అందిస్తానని హామీ

**హైదరాబాద్ - నీలగిరివార్త :** సిఎం రేవంత్ రెడ్డిని ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. స్పోర్ట్స్‌పై రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీ-యమని గోపీచంద్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీ ద్వారా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం శుభ పరిణామని గోపీచంద్ అభిప్రాయపడ్డారు. క్రీడాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని గోపీచంద్ తెలిపారు.

# స్పేస్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

మొదటిపేజీ తరువాయి..

డిసెంబర్ 30వ తేదీన చేపట్టామని, జనవరి 9వ తేదీన స్పేడెక్స్ శాటిలైట్ల డాకింగ్ జరగనున్నట్లు ఆయన తెలిపారు. గగన్‌యాన్ కూడా ఇస్రో ముందున్న అతిపెద్ద ప్రోగ్రామ్ అని పేర్కొన్నారు. క్రూ లేకుండా మాడ్యూల్‌ను ప్రయోగించే దాని కోసం ఇస్రోలో పనులు జరుగుతున్నాయన్నారు. జీఎస్ఎల్వీ ద్వారా ఎన్వీఎస్ 02 నావిగేషన్ శాటిలైట్ను పంపేందుకు శ్రీహరికోటలో వర్క్ జరుగుతోందన్నారు. ఇస్రో మార్క్ 3 వెహికిల్ ద్వారా అమెరికాకు చెందిన కమర్షియల్ శాటిలైట్‌ను కూడా ప్రయోగించను న్నారు. గగన్‌యాన్ రాకెట్ అసెంబ్లింగ్‌కు చెందిన పనులు కూడా శ్రీహరికోట్లో ప్రోగ్రెస్ అవుతున్నాయి. చంద్రయాన్3 ద్వారా చంద్రుడి దక్షిణ ధ్రువంపై ల్యాం డ్ అయిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. చంద్రయాన్ 4 ద్వారా ఆ ప్రదేశంలో చంద్రుడిపై ల్యాండ్ అయి, శ్యాంపిళ్లు సేకరించిన తర్వాత మళ్లీ తిరిగి వచ్చే రీతిలో పనులు జరుగుతున్నాయన్నారు. భారత స్పేస్ స్టేషన్ని సెటప్ చేసేందుకు ప్లాన్ జరుగుతోందన్నారు. స్పేస్ స్టేషన్ నిర్మాణం కోసం ప్రధాని మోదీ అనుమతి కూడా తమకు దక్కిందన్నారు. స్పేస్ స్టేషన్‌కు అయిదు మాడ్యూళ్లు ఉంటాయని, 2028లో స్పేస్ స్టేషన్‌కు తొలి మాడ్యూల్‌ను లాంచ్ చేసే రీతిలో అనుమతి దక్కిందన్నారు.

# కేఫ్ బీర్లు కరువు!

మొదటిపేజీ తరువాయి..

పెంచకపోవడంతో భారీ నష్టాలు వస్తున్నాయని యూబీఎల్ తెలిపింది. బీర్ల సరఫరా నిలిపివేతకు ఇది కూడా ఒక కారణమని కంపెనీ పేర్కొంది. తెలంగాణ నుంచి రూ. 900 కోట్లు రావాల్సి ఉందని పేర్కొంది. ఈ జాప్యం కూడా కంపెనీ నష్టాలకు కారణమైందని తెలిపింది. ఈ విషయాన్ని సెబీకి లేఖ ద్వారా తెలిపింది. కింగ్ ఫిషర్, కింగ్ ఫిషర్ స్ట్రాంగ్, కింగ్ ఫిషర్ అల్ట్రా, కింగ్ ఫిషర్ అల్ట్రా మ్యాక్స్‌తో పాటు ఇతర బ్రాండ్లను నిలిపివేస్తున్నట్లు యూబీఎల్ స్పష్టం చేసింది. నిజానికి తెలంగాణ రాష్ట్రంలో బీర్ల అమ్మకాలను పరిశీలిస్తే కింగ్ ఫిషర్ బ్రాండ్స్ 60 నుంచి 70 శాతం అధికంగా విక్రయం అవుతున్నట్లు తెలిపింది.

# రూ.2,600 కోట్లతో గ్రామీణ రహదారుల నిర్మాణం

మొదటిపేజీ తరువాయి..

ప్లలెల్లో రహదారులు మెరవాలని, ఆ బాధ్యత గ్రామీణ విభాగానికి చెందిన ఇంజినీరింగ్ అధికారులదేనని అన్నారు. పెరుగుతున్న రవాణా అవసరాలకు అనుగుణంగా రహదారుల నిర్మాణం జరగాలని అన్నారు. నాణ్యతపై రాజీ పడొద్దని, జిల్లా స్థాయిలో రూరల్ ఇంజనీర్లు ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహించాలని అన్నారు. పనుల పురోగతి నివేదికలను ప్రతి 15 రోజులకు నివేదించా లన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గుండివాగు బ్రిడ్జి 10 ఏండ్లుగా పూర్తికాలేదని, దీనివల్ల 40 మంది ప్రజలు వాగు దాటలేక మృత్యువాత పడ్డారని మంత్రి అన్నారు. గతంలో తన నియోజకవర్గంలో సరైన గ్రామీణ రోడ్లు లేక ఎంతో మంది ఆత్మీయులను రోడ్డు ప్రమాదంలో కోల్పోయానని చెప్పారు. చాలా గ్రామాల్లో కనీస రోడ్డు సదుపాయం లేకపోవడం బాధాకరమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. మారుమూల ప్లలెలకు రహదారి సౌకర్యం కలిగిస్తేనే అసలైన అభివృద్ధి అని పేర్కొన్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUB-LICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు గురువారం 9-1 -2025





# బదిలీపై వెళ్లిన సత్యనారాయణ రెడ్డికి ఘనంగా వీడ్కోలు



పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 8.

ప్రకాశం జిల్లా,పెద్దదోర్నాల మండలం,చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ సూపర్వైజర్ గా విధులు నిర్వహించి, నరసరావుపేటకు బదిలీపై వెళ్లిన కే. సత్యనారాయణ రెడ్డి నీ చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సాయి ప్రశాంత్, డాక్టర్ యజ్ఞ క్, సి హెచ్ ఓ మంత్ర నాయక్, హెల్త్సూపర్వైజర్,కందుల. ఇజ్రాయ్ ల్ లు ఘనంగా సన్మానించారు. వీడ్కోలు సభ హెల్త్ సూపర్వైజర్ మంత్రు నాయక్అధ్యక్షతన జరిగింది. వీడ్కో సభ ముఖ్య అతిథులుగా చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సాయి ప్రశాంత్, డాక్టర్, యగ్నిక్ మాట్లాడుతూ, సత్యనారాయణ రెడ్డి, ఉద్యోగ నిర్వహణలో అందరి మన్ననలు అందుకున్నారని, ఆయన చేసిన సేవలను కొనియాడారు. చెంచు గిరిజనులకు ఎనలేని సేవలు చేశారనిఅన్నారు. హెల్త్ సూపర్వైజర్ మంత్రు నాయక్ . మాట్లాడుతూ మేము ఇద్దరము గిరిజన గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి సీజనల్ వ్యాధుల గురించి వివరించడం జరిగిందని అన్నారు. హెల్త్ సూపర్వైజర్ కందుల. ఇజ్రాయేలు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించి, మలేరియా, డెంగ్యూ, నివారణకు విశేష కృషి చేశారని అన్నారు. మరి ఈ కార్యక్రమంలో పి హెచ్ న్. సూర్య కుమారి, హెచ్. వి. పద్మావతి, ఏఎన్ఎంలు,ఆశలు తదితరులు పాల్గొని సత్యనారాయణ రెడ్డి ని పూలమాలతో, బొకేలతో, శాలవలతో, ఘనంగా సన్మానించారు.

# అయిన ముక్కుల, అసనాబాద్ గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం





పెద్ద దోర్నాల నీలగిరి వార్త. జనవరి 8.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, అయిన ముక్కుల, అసనాబాద్ గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ గ్రామాల్లో రైతులు సాగు చేసిన శనగ, మిరప,పంటలను సందర్శించి రైతులకు పలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. మరియు న్. పి. స్. స్. యాప్ గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ. ఈ. ఓ, చైతన్య కుమార్,వీహెచ్ఏ, వి ఏ ఏ లు. సుస్మిత, ప్రకృతి వ్యవసాయభాగం ఇంచార్జ్ ఎల్2 కర్ర. రాములు, మాజీ జెడ్పిటిసి,జంగిలి.పిచ్చయ్య, రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, అయిన ముక్కుల గ్రామ రైతులు, అసనాబాద్ గ్రామ రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు, మరియు ఇంటింటికీ సర్వే



పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 8.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, కొర్రపోలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వై.చెర్లోపల్లి, కొరపోలు గిరిజన గ్రామల లోజ్వరాలు, సీజనల్ వ్యాధులపై ఇంటింటికి తిరిగి సర్వే బుధవారం చేశారు. ఈ సందర్భంగా సి. హెచ్. ఓ.గౌస్ మోహిద్దీన్, ఎం.పీ. హెచ్. స్. రాఘవేంద్రరావు ( కొర్రపోలు ), ఎం. పి.హెచ్.స్. కందుల. ఇజ్రాయెల్ లు మాట్లాడుతూ వై. చెర్లోపల్లి, కొర్రపోలు గిరిజన గ్రామల లో ఇంటింటికి జ్వరాల సర్వే, సీజనల్ వ్యాధులపై సర్వే నిర్వహించామన్నారు. మరియు సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించామని అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి నీటి డ్రమ్ములలో లాల్వ ను, కనిపెట్టి ఆ నీటిని పారబోశామని తెలిపారు. నీటి డ్రమ్ములపైన, నీటి కుండలపైన, తొట్లపైన మూతలు ఉంచాలని ప్రజలకు సూచనలు ఇచ్చారు. కొబ్బరి బోండాలలో, టైర్లలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. నీరు నిల్వ ఉంటే నీటి పైన దోమలు చేరి గుడ్లు పెట్టి పిల్లలను పెంపొందిస్తాయన్నారు. కావున ప్రతి ఒక్కరూ నీటి దమ్ములపైన, కుండలపైన, తొట్లపైన మూతలు ఉంచాలన్నారు. దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడాలని ప్రజలకు తెలియజేశారు. కొర్రపోలు గిరిజన గ్రామంలో జ్వరాలపైన, సీజనల్ వ్యాధుల పైన చెంచు గిరిజన ప్రజలకు ఒక అవగాహన కల్పించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎన్.ఎం. బేగం, తిరుపతి, ఆశలు , ఎస్. లక్ష్మిదేవి,బుజ్జమ్మ, మరియమ్మ, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీఓ నాసర్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన టిడిపి నాయకులు

పెద్ద దోర్నాల నీలగిరి వార్త. జనవరి 8.



ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, దోర్నాల మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీడీఓ. నాసర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి, కర్నూల్ పుల్లారెడ్డి స్వీటును కానుక సమర్పించి, నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు బుధవారం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద దోర్నాల మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్. ఏరువ. మల్లికార్జున్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు చిట్టి. శివారెడ్డి,పెద్దోడు,కృష్ణ,విష్ణు, దేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మాసిస్ట్ సమస్యలు నెల రోజుల్లో పరిష్కారం చూపుతాం

## వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



ఫార్మసిస్ట్స్ మీద జరిగిన ఆఫీసియల్ సమీక్షా సమావేశంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ చరిత్రలో ఫస్ట్ టైం ఫార్మసిస్టుల సమస్యలు అన్నింటి మీద 25 ని. లు ప్రసంగించి హెల్త్ మినిస్టర్ దృష్టికి తీసుకెళ్లి మంత్రి ని ఒప్పించి. స్వయంగా మంత్రి చే స్టేజ్ మీద నే పరిష్కారం చేయాలని విన్నవించి మంత్రి చే అన్నీ సమస్యలు నెల రోజుల్లో నే పరిష్కారం చేస్తా అని స్వయంగా ప్రకటింప చేయించిన %ు+ూూ% స్టేట్ ప్రెసిడెంట్ బత్తిని సుదర్శన్ గౌడ్. %ు+ూూ% స్టేట్ ప్రెసిడెంట్ గారు గౌరవ హెల్త్ మినిస్టర్కి విన్న వించిన ఫార్మసిస్ట్స్ ప్రధాన సమస్యలు.ఫార్మసీ ఆక్ట్ 1948,%ూవష% 42 ని కఠినం గా అమలు చేసి , "వైద్య ఆరోగ్య శాఖ లో మందులు ఉన్న ప్రతీ విభాగం లో ఫార్మసిస్ట్ పోస్ట్స్ శాంక్షన్ చేయాలి. 2.కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన %వ%. ఔషది ప్రోగ్రాం విజయవంతం గా అమలు కావాలంటే ముందుగా ఈ- హెచ్ఎంఎస్ అమలు చేయాలి. ఫార్మసిస్ట్స్ పారా మెడికల్ పరిధిలోకి రారు. ఫార్మసిస్ట్స్ బ్రాంచ్ వన్ మెడికల్ పరిధిలోకి వస్తారు (%=వట. చీశ. 10-1/2022-ాజ×% /1730 తేది. 19.06.2023) ప్రభుత్వం ఇప్పటి నుండి జరిపే అన్నీ అధికారిక ఉత్తర్వులులో ఖచ్చితంగా బ్రాంచ్ వన్ మెడికల్ గా ఆదేశాలు ఇవ్వాలి. 4.ప్రతీ పి హెచ్ సి లో (3) ఫార్మసిస్ట్స్ పోస్ట్స్ శాంక్షన్ చేయాలి. 5.. డి ఎం హెచ్ ఓ స్టోర్స్, డి ఐ ఓ, స్టేట్ వాక్సిన్ స్టోర్స్, డి ఎం ఓ, టీవీ, లెప్రసీ, పల్లె దవాఖాన, భస్తి దావఖాన లలో రెగ్యులర్ ఫార్మసిస్ట్ పోస్ట్స్ శాంక్షన్ చేయాలి. 6..సెంట్రల్ మెడిసిన్స్ స్టోర్స్ లలో ఫార్మసీ సూపర్ వైజర్, ఫార్మసిస్ట్ గ్రేడ్ 1, ఫార్మసిస్ట్ గ్రేడ్ 2 రెగ్యులర్ పోస్టు శాంక్షన్ చేయాలి. 7. 33 జిల్లా లోని డి ఎం హెచ్ ఓ ఫార్మసీ స్టోర్స్ నందు ఫార్మసీ సూపర్ వైజర్ పోస్ట్స్ మంజూరు చేయాలి 8.ప్రతీ జిల్లా %జఎం /ఐఎష్ట్రశీ% స్టోర్స్ నుండి %్రాఎజ% లకు మెడిసిన్స్ ట్రాన్స్పోర్ట్ కొరకు వాహనం ఏర్పాటు చేయాలని,ప్రతీ పి హెచ్ సి స్టోర్స్ లో %ూ/ష% సౌకర్యం ఉండాలని, ఫార్మసిస్ట్స్ కు ల్యాబ్ ట్యాబ్ లు ఇవ్వాలని, రిఫ్రిజీ రేటర్, ఫర్నిచర్, రాక్స్, అన్నీ కూడా సమకూర్చాలని, ఇంటర్ నెట్ సౌకర్యం కూడా కల్పించాలి. 9.ఆయుష్ డిపార్ట్మెంట్ లో నోటిఫికేషన్ లో ఇచ్చిన 308 ఫార్మసిస్ట్స్ పోస్ట్ లను డి. ఫార్మా, బి. ఫార్మా, ఎం. ఫార్మా చేసిన వారికీ మాత్రమే ఇవ్వాలి. 10.ఇటీవల రెగ్యులర్ ఫార్మసిస్ట్స్ పోస్ట్ ల భర్తీ కొరకు పరీక్ష వ్రాసిన కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఫార్మసిస్ట్ లకు 30%వెయిటేజ్ ఇవ్వాలి. 11..ప్రతీ ఫార్మసిస్ట్ కు అతడి సర్వీస్ లో కనీసం నాలుగు ప్రమోషన్ లు ఇవ్వాలి. 12..రాష్ట్ర స్థాయిలో సెపరేట్ ఫార్మసీ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలి 13..అన్నీ జి జి హెచ్ ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులలో క్లినికల్ ఫార్మసీస్ట్స్ పోస్ట్స్ మంజూరు చేయాలి. 14..నూతన మెడికల్ కాలేజ్ లలో ఫార్మసిస్ట్ గ్రేడ్ 1. పోస్ట్స్ శాంక్షన్ చేయాలి. 15. ఇన్ సర్వీస్ ఫార్మసిస్ట్ లకు వారి విద్యార్హతలు ఆధారంగా డ్రగ్స్ ఇన్స్పెక్టర్, డ్రగ్స్ అనలిస్ట్, డైటిషియన్ పోస్ట్స్ భర్తీ లో 30% కోటా తో అవకాశం ఇవ్వాలి. 16.ప్రతీ డిఎంహెచ్ఓ స్టోర్స్ లో ఫార్మసిస్ట్ గ్రేడ్ 1,ఫార్మసిస్ట్ గ్రేడ్ 2 రెగ్యులర్ పోస్ట్స్ శాంక్షన్ చేయాలి. 17.అన్ని జిల్లాల్లో ని సి ఎం ఎస్ లలో %ూష్ట్ర ాబజూ,/ జూష్ట్ర స్త్రతీ 1, జూష్ట్ర స్త్రతీ% 2 లను డిప్యూటేషన్ మీద పని చేస్తున్నారు. అలా కాకుండా వారికి రెగ్యులర్ పోస్ట్స్ శాంక్షన్ చేసి పోస్టింగ్స్ ఇవ్వాలి. 18. నూతన జి జి హెచ్ లలో బెడ్ స్ట్రెంగ్త్ రేషియో ప్రకారం %జూష్ట్ర.స్త్రతీ 2, జూష్ట్ర స్త్రతీ 1,జూష్ట్ర. ాబజూ% పోస్ట్స్ శాంక్షన్ చేయాలి. 19.%చీసవీ%, కాంటాక్ట్, అవుట్ సోర్సింగ్, వివిధ ఏజెన్సీ ల ద్వారా పని చేస్తున్న ఫార్మసిస్ట్లకు రెగ్యులర్ ఫార్మసిస్ట్ లకు ఇస్తున్న విధంగా వేతనాలు ఇవ్వాలి. 20.ఫార్మసిస్ట్ లకు పి ఆర్ సి లో అత్యధిక వేతనాలు ఇవ్వాలి.పైన పేర్కొన్న ఫార్మసిస్ట్స్ సమస్యలు అన్నింటిని మంత్రి దృష్టికి తీసుకెళ్లి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. హెల్త్ మినిస్టర్ ఫార్మసిస్ట్స్ అన్నీ సమస్యలు ఒక నెల రోజుల్లోనే పరిష్కారం చేస్తానని రాష్ట్ర ఉన్నాతాదికారులు, రాష్ట్ర ఫార్మసిస్ట్స్ అందరి హర్ష ద్వానాల మధ్య డయాస్ మీద నే ప్రకటించారు.

# చేనేత కార్మికులకు అండగా కూటమి ప్రభుత్వం





## నూలు పాస్ పుస్తకాల పంపిణీ విద్యుత్ చార్జీల రాయితీ గుర్తింపు పత్రాల ప్రదానం

ఎమ్మిగనూరు నీలగిరి వార్త (8 జనవరి)

ఎమ్మిగనూరు పట్టణంలోని తేరుబజార్ నందు చేనేత కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం వత్తాసు అందిస్తూ, నూలు పాస్ పుస్తకాలు విద్యుత్ చార్జీల రాయితీ గుర్తింపు పత్రాలను అందజేయడం ద్వారా వారి జీవితాల్లో వెలుగులు, అభివృద్ధి మరియు ఆర్థిక భద్రతను కలిగించేందుకు కృషి చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్లూమ్స్ అధికారులు అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ హ్యాండ్లూమ్స్ నాగరాజు అప్పాజీ పెద్దయ్య చేనేత కార్మికులు, వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన సైబర్ పోలీసులు







వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సైబర్ జాగ్రత్త కార్యక్రమంలో భాగంగా స్థానిక హంటర్ రోడ్ లోని సాంఘిక సంక్షేమ పాఠశాలలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ సైబర్ క్రైమ్ వేగం పోలీసులు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సమావేశాల్లో ముందుగా సైబర్ క్రైం ఏసీపీ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు ఎలాంటి మోసాలకు పాల్పడుతున్నారో విద్యార్థులకు అధికారులు అవగాహన కల్పించారు. ప్రధానంగా ప్రస్తుతం ఫైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్టు అంటూ మోసాలకు పాల్పడుతూ తీరును సైబర్ అధికారులు విద్యార్థులకు తెలియజేయడంతో పాటు పోలీసులు ఎప్పుడు డిజిటల్ అరెస్ట్ లు చేయరని పోలీస్ యూనిఫారం ధరించి వీడియో కాల్ ద్వారా డిజిటల్ అరెస్టు చేస్తాం సైబర్ నేరగాళ్ళ బెదిరింపులకు కంగారు పడవద్దని మీ తల్లిదండ్రులకు తెలియజేయాలని. ఎవరైనా సైబర్ నేరగాళ్ళ చేతుల్లో మోసానికి గురైతే తక్షణమే 1930 నంబర్ కు ఫోన్ చేసి సమాచారం చేయడం ద్వారా పోగొట్టుకున్న సొమ్మును తిరిగి పొందేందుకు అవకాశం వుంటుందని ఏసీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఇన్స్ స్పెక్టర్ రవి సుబేదారి ఇన్స్ స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డితో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్ర పిల్లలకు ఏకరూప దుస్తుల పంపిణీ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్టు ఉర్సు సెక్టార్ 42 డివిజన్ లోని అంగన్వాడి కేంద్రం పిల్లలకు సూపర్వైజర్ శ్రీమతి బత్తిని రమాదేవి ఏకరూప దుస్తుల ( యూనిఫామ్స్) పంపిణీ చేసారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ బత్తిని రమాదేవి మాట్లాడుతూ మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లల్ని తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని అంగన్వాడి కేంద్రంలో ఆటపాటలతో విద్య నేర్పించడం పిల్లలకి పౌష్టికాహారం ,స్నాక్స్, గుడ్లు అందించి వారి ఆరోగ్యానికి మానసిక శారీరక అభివృద్ధికి అంగన్వాడి కేంద్రాలు తోడ్పడుతున్నాయని తెలిపారు.అంగన్వాడి కేంద్రంలో ఆట,పాట ,కథలు, సంభాషణ, మంచి అలవాట్లు సృజనాత్మకత బడికి సంసిద్ధత, సైన్స్ అనుభవాలు మొదలగున్నవి కార్యక్రమాలు నిపుణులు సూచించబడిన ప్రీస్కూల్ కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుంది అని అంగన్వాడీ టీచర్లు తప్పకుండా ప్రీస్కూల్ సిలబస్ ప్రకారము సమయపాలన పాటిస్తూ నిర్వహించాలని , ప్రీ స్కూల్ నిర్వహణ ఒక ఉద్యమంలా చేపట్టాలని అంగన్వాడి టీచర్లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్ర పర్యవేక్షణ కమిటీ సభ్యులు స్వప్న లావణ్య, సరిత, లావణ్య ,శోభ, మౌనిక, స్వప్న,అంగన్వాడి టీచర్లు మమత జయ స్వర్ణలత సుజాత సుహాసిని ప్రమీల శాంత కుమారి ఆయా రంగమ్మ తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# పెద్ద దోర్నాలకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటన

## ఏర్పాట్లను పరిశీలిస్తున్న టిడిపి నాయకులు





పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 8.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, మోట్ల మల్లికార్జున పురం వద్ద గిరిజన గూడెం లోని సదుపాయాల పరిశీలన నిమిత్తం జనవరి 10వ తేదీన పెద్ద దోర్నాలకు రానున్న విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటన ఏర్పాట్లను, పరిశీలిస్తున్న పెద్ద దోర్నాల మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఏరువ. మల్లికార్జున్ రెడ్డి. టి ఎన్ టి యు సి.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు. సుధాకర్ రెడ్డి,టిడిపి యువ నాయకులు, దొడ్డ. శేషాద్రి, చంటి, గుంటక సుబ్బరాయుడు, విద్యుత్. డి. ఈ. నాగేశ్వరరావు,ఏఈ. నాయక్,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నామినేటెడ్ పదవుల్లో పార్టీ కోసం అహర్నిశలు పనిచేసిన వారికే కేటాయించాలి

## వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



దశాబ్దాల నుండి కాంగ్రెస్ కోసము అహర్నిశలు జెండా మోసి పనిచేస్తున్న కార్యకర్తలకే నామినేటెడ్ పదవుల్లో అవకాశం ఇవ్వాలని. పార్టీ ఫిరాయింపులతో పార్టీలకు వచ్చిన వారికి కొందరు నాయ కులు నామినేటెడ్ పదవుల్లో వారికి కేటాయించేలా ప్రయత్ని స్తున్నారని అలా జరగకుండా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ పార్టీకి సేవలు అందించిన వారికి కేటాయించేలా చూడాలని పిసిసి అధ్యక్షుని ముఖ్యమంత్రిని ఎమ్మెల్యేని ఎంపీలను మంత్రులను కోరనున్నట్లు వరంగల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి తెలిపారు.

## మైనార్టీల స్మశాన వాటిక పనులను పరిశీలించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణ పరిధిలోని దర్గా ప్రక్కల మైనార్టీల స్మశాన వాటిక పనులను ప్రజా ప్రతినిధులు, మైనార్టీ నాయకులతో కలిసి పరిశీలించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని తెలిపారు. పట్టణంలోని ముస్లిం మైనార్టీల కోసం భవిష్యత్తు కార్యచరణ సైతం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,వైస్ చైర్మన్ రహాత్ అలీ,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యూనుస్,దేవరకొండ మండల పార్టీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,పట్టణ కౌన్సిలర్లు,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,మైనార్టీ నాయకులు,ఎలెక్ట్రిసిటీ కాంట్రాక్ట్ సంతోష్,యువ నాయకులు బాబు రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత వికలాంగురాలి ఇల్లు కూల్చివేత





ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 08

ఎల్కతుర్తి మండల కేంద్రంలో నివసిస్తున్నటువంటి బుల్లెపోగు లలిత %ఒ/శీ% బొల్లెపోగు డాక్టర్ సత్య నారాయణ అదే ఎల్కతుర్తి గ్రామంలోని సురవరం బుచ్చిరెడ్డి వద్ద భూమిని కొనుగోలు చేసి ఆ భూమిలో రేకుల షెడ్డుతో ఇల్లు నిర్మించుకొని నివాసము ఉంటున్నటువంటి రేకుల షెడ్డు ఇంటిని దౌర్జన్యంగా ట్రాక్టర్ సాయంతో కూల్చివేశారని పత్రికా విలేకరుల సమక్షంలో తెలిపారు వివరాల్లోకి వెళితే సురవరం బుచ్చిరెడ్డి వద్ద కొనుగోలు చేసిన భూమిలో బుల్లెపోగు లలిత వారి కుటుంబం రేకుల షెడ్ తో ఇంటిని నిర్మించుకొని నివసిస్తున్నారు అట్టి రేకులషెడ్డు ఇంటిని ట్రాక్టర్ సహాయంతో ఎల్కతుర్తి గ్రామానికి చెందిన సురవరం బుచ్చిరెడ్డి అతని కుమారుడు సురవరం తిరుపతిరెడ్డి కూతురు సీతారాం రెడ్డి మరియు మరికొందరు గుర్తుతెలియని వ్యక్తులతో పట్టపగలు దళిత వికలాంగురాలైన బుల్లెపోగు లలిత వారు ఇంటిలో లేని సమయంలో వారి పరిచయస్తులు ఎండి సలీం ఇంటిలో ఉండగా అతడు వారిని ప్రాధేయ పూర్వకంగా అగమని అడిగిన వినకుండా నేలకూల్చుతుంటే భయపడి అతడు బయటికి పరుగు తీశాడు అలా దౌర్జన్యంగా రేకుల షెడ్డుని నేల కూల్చుతూ మీరు దళితులు అంటూ చెప్పలేని విధంగా పరిష పదజాలంతో బూతులు తిడుతూ మీ మాదిగ కులం అడుక్కునే జాతి మిమ్మల్ని బ్రతికి ఉండగానే ఈ ఇంటిలోనే సమాధి చేస్తామని అచట చూస్తున్నటువంటి వారి ముందు ప్రత్యక్షంగా పరోక్షంగా అవమానానికి గురి చేసినారు అంతేకాకుండా పైన పేర్కొన్న వ్యక్తుల నుండి వారికి మరియు వారి యొక్క కుటుంబానికి ప్రాణభయం ఉంది అని వాపోయారు.

## వాహనదారులు నిబంధనలు పాటించాలి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. బుధవారం రాజంపేట మండలం బస్వన్నపల్లిలో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా విద్యార్థులు, గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి తమ కుటుంబ సభ్యులను చైతన్యం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ అఫ్రోజుద్దీన్, మహేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

## దర్గా షరీఫ్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎంపీ డాక్టర్ కడియం కావ్య

### ఎంఎల్ఏ శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బుధవారం నడికూడ మండలం ముస్త్యాల పల్లి గ్రామంలో ఊర్సు షరీఫ్ హజ్రత్ సయ్యద్ మదార్ షావలి రైమతుల్లా అలైహి దర్గా షరీఫ్ ఉత్సవాల్లో పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య , పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం దర్గా నిర్వాహకులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అంతక ముందు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దర్గా అభివృద్ధికి అవసరమైన నిధులను మంజూరు చేస్తామని,వసతి గృహాల షెడ్డు ఏర్పాటుకు చేయాటకు సహకరిస్తానని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మతసామరస్యాన్ని కాపాడుతూ అందరికీ సమాన న్యాయం అందేలా చూస్తుందని అన్నారు. పరకాల నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.

## పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

### తహశీల్దార్‌కు వినతి పత్రం సమర్పించిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 08

మునగాల:మండలపరిధిలోని అన్ని గ్రామాలలో ఉన్న ప్రభుత్వ భూములను గతంలో ఇందిరమ్మ ఇళ్ల కు. కేటాయించిన మిగిలిన ఖాళీ స్థలాలను గుర్తించి మరియు గ్రామ కంఠం భూములను సర్వే చేయించి. అర్హులైన వారికి ఇట్టి స్థలాలను ప్రస్తుతం ఇందిరమ్మ ఇళ్లకు ఖాళీ స్థలం లేని నిరుపేదలకు కేటాయించాలని మండల తహశీల్దార్ వి ఆంజనేయిలుకు వినతిపత్రం ఇచ్చినట్లు మండల పరిధిలోని నరసింహా పురం. గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ వేమూరి సత్య నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యంగా నరసింహ పురం లో ఉన్న గతంలో ఇందిరమ్మ ఇళ్ల కు కేటాయించిన స్థలంలో మిగిలిన స్థలాలను గుర్తించి సర్వే చేయించి లబ్ధిదారులకు కేటాయించాలని అదే విధంగా మండల పరిధిలోని ఉన్న అన్ని గ్రామాల్లో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఇళ్ల స్థలాల తో పాటు ఇళ్లు మంజూరు చేసి వారికి న్యాయం చేయాలని, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలను కేటాయించేందుకు. ప్రస్తుతం సర్వే నిర్వహిస్తున్న సందర్భంగా ప్రస్తుతం ఖాళీ స్థలం ఉన్న వారికి మాత్రమే ఇల్లు నిర్మించుకోవడానికి. మాత్రమే అవకాశం కల్పించిన నేపథ్యంలో ప్రస్తుతం ఎలాంటి ఇల్లు ఖాళీ స్థలం కూడా లేకుండా అద్దె ఇళ్లలో ఉంటున్న అర్హులైన నిరుపేదలకు ఈ పథకం వర్తించక నష్టపోయే ప్రమాదం ఉంది.కావునఅట్టి అర్హులైన లబ్ధిదారులకు గతంలో గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లకు కేటాయించిన స్థలంలో మిగిలిపోయిన స్థలాలను మరియు ప్రభుత్వ భూములను గ్రామ కంఠం భూములను గుర్తించి సర్వే చేయించి అర్హత కలిగిన లబ్ధిదారులకు. ప్లాట్ లను కేటాయించి అర్హత కలిగిన ప్రతి ఒక్క లబ్ధిదారుడికిరాజకీయాలతో సంబంధం లేకుండా వారికి ఇళ్లు మంజూరు చేసి వారికి న్యాయం చేయాలని తహశీల్దార్‌ను కోరినట్లు సత్య నారాయణ విలేకరుల కు తెలిపారు.

## బహుదొడ్డి రామారావు జీవితం ఆదర్శం సిపిఎం పార్టీ

### జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ములకలపల్లి రాములు




మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 08

మునగాల: మండలపరిధిలోని ( కొక్కిరేణి) తెలంగాణ సాయుధం రైతాంగ పోరాట యోధుడు అమరజీవి కామ్రేడ్ బహుదొడ్డి రామారావు గారి జీవితం నేటి తరానికి ఆదర్శమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు అన్నారు, బుధవారం మండలంలోని కొక్కిరేణి గ్రామంలో రామారావు గారి 21వ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అనంతరం సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి నందిగామ సైదులు అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా హాజరైన ములకలపల్లి రాములు మాట్లాడుతూ, విద్యార్థి దశలో తన చదువుకు స్వస్తి చెప్పి విప్లవ రాజకీయాలకు ఆకర్షితుడై ఈ ప్రాంత కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించడంలో ఆయన కీలక పాత్ర పోషించాలని కొనియాడారు రామారావు డివిజన్ రైతు సంఘం అధ్యక్షుడిగా సింగిల్ విండో చైర్మన్ గా గ్రామ సర్పంచిగా సుదీర్ఘకాలం పాటు ప్రజాప్రతినిగా పనిచేశారని వారు గుర్తు చేశారు కొక్కిరేణి గ్రామ అభివృద్ధిలో చాలా ముఖ్యమైన పాత్ర పోషించారని వారన్నారు. ఎన్నో నిర్బంధాలను అధిగమిస్తూ ప్రజల బాధలను తన బాధగా భావించి గ్రామంలో ఉన్న పేద ప్రజలందరికీ ఇథోతికంగా సహకరించిన గొప్ప దానకర్ణుడు రామారావు అని ఆయన అన్నారు అలాంటి మహానుభావుడు ఆశయ సాధన కోసం మనమందరం ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు పాలకవర్గాలు తన అవసరాల కోసం ఎన్నికల్లో అనేక వాగ్దానాలు చేసి ఆ వాగ్దానంలో అమల్లోపూర్తిగావిఫలం అయ్యారని, వారి విమర్శించారు, పాలకవర్గ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలందరిని సమీకరించి ఉద్యమించటమే రామారావు గారికి నిజమైన నివాళిని వారన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు మెదరమట్ల వెంకటేశ్వర రావు, సిపిఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, సిపిఎం జిల్లాకమిటీసభ్యులు మిట్ట కడుపులో ముత్యాలు. వట్టేపు సైదులు సింగల్ విండో చైర్మన్ చందా చంద్రయ్య, మండలకమిటీ సభ్యులు రేఖ లింగయ్య, గ్రామ మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న. మాజీఉపసర్పంచ్ రావులపెంట బ్రహ్మం. సిపిఎం గ్రామ నాయకులు నిడిగొండ శంబయ్య, ములకలపల్లి సైదులు, ఇంటూరు హుస్సేన్, మామిడి గురుమూర్తి, ములకలపల్లి నాగరాజు, డివైఎఫ్ఐ నాయకులు ఒట్టేపు చిన్న సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

### జిల్లా అఖిల భారత రైతు కూలీ సంఘం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

రైతాంగ వ్యతిరేక మూడు వ్యవసాయ చట్టాల రద్దు కోసం, పంటల గిట్టుబాటుకై కనీస మద్దతు ధర కోసం ఏడాదికి పైగా రైతులు దేశ రాజధాని ఢిల్లీ చుట్టూ సింగు, డిగ్రీ, ఘూజాపూర్ ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు. రైతుల డిమాండ్ల నెరవేరుస్తామని మోడీ ప్రభుత్వం హామీ ఇచ్చిందని దీర్ఘకాలిక ఆందోళనను విరమింపజేసిందని, కానీ ఆ హామీలను నేడు పట్టించుకోవడం లేదు. ఎస్కేయం నాయకత్వంలో రైతాంగం మళ్లీ ఉద్యమిస్తున్నది. అందులో భాగంగా రైతాంగ నాయకుడు జగత్ సింగు దలియవాల్ ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నాడు. వారికి మా అఖిల భారత రైతు కూలీ సంఘం కామారెడ్డి జిల్లా కమిటీ తన సంఘీభావాన్ని ప్రకటిస్తున్నదని కనీస మద్దతు ధర చట్టాన్ని ఇకనైనా రూపొందించాలని డిమాండ్ చేస్తున్నాం. రైతాంగానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అన్నారు, లేకపోతే ఉధృతమయ్యే ఆందోళనలో మేము కూడా భాగస్వామ్యం అవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం రైతాంగం పట్ల అనుసరిస్తున్న విధానాలకు నిరసనగా బుధవారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగిందని అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు సూర నర్సయ్య డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో యాదగిరి, ఎండి అలీ, షేక్ ఇమామ్, సయ్యద్ అలీ, కాసిం, రాజు, సుజాత, ఫాతిమా, చంద్రకళ, లక్ష్మి, సాయవ్వ, పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## గురుకులాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలి

### విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని మెరుగైన సౌకర్యాలను కల్పించాలి

### బీసీ సాధికారిక సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ పొలాస నరేందర్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి (దేవదాస్)

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారంతో అస్వస్థతకు గురైన విద్యార్థుల సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఉమ్మడి జిల్లా బీసీ సాధికార సంఘం కన్వీనర్ పోలస నరేందర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు కరీంనగర్ జిల్లా కేంద్రంలో సోమవారం రోజున మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల కళాశాలలో రాత్రి 31 మంది విద్యార్థులు కలుషిత ఆహారం తీసుకొని ఒక్కసారిగా కడుపునొప్పి వాంతులు, విరోచనాలతో అస్వస్థతకు గురికావడం చాల బాధాకరమని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం కన్వీనర్ పొలాస నరేందర్ అన్నారు గురుకుల కళాశాలలో సోమవారం రాత్రి కలుషిత ఆహారం తీసుకొని అస్వస్థతకు గురైన సంఘటనలు మరొక సారి పునరావృతం కాకుండా చూడాలని సంబంధిత అధికారులను పత్రిక ప్రకటన ద్వార పోలాస నరేందర్ కోరారు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అన్ని బీసీ గురుకుల పాఠశాల కళాశాలలో శుభ్రత విషయంలో నాణ్యత విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే విద్యార్థులకు మరింత మెరుగైన ఆహారాన్ని అందించాలని సంబంధిత అధికారులను నరేందర్ కోరారు.

## ఏనుమాముల వ్యవసాయ మార్కెట్లో వైద్య శిబిరం



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బుధవారం వరంగల్ పెనుమాముల వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో మేడికోవర్ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో వైద్య శిబిరం ప్రాంతీయ సంచాలకులు ఉప్పుల శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో రైతులు దడువాయిలు గుమస్తాలు వివిధ హమాలి కార్మికులకు బీపీ షుగర్ పరీక్షలు నిర్వహిస్తారని ఉచిత వైద్య శిబిరాన్ని అధిక సంఖ్యలో పాల్గొని వినియోగించుకోవాలని ఆర్జెడియం తెలిపారు. ఉచిత వైద్య శిబిరమునకు సహకరించిన మెడికోవర్ హాస్పిటల్ యజమాన్యానికి వ్యవసాయ మార్కెట్ అధికారులు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం సంయుక్త సంచారకులు మార్కెటింగ్ శాఖ ఉపసంచాలకులు మార్కెటింగ్ శాఖ అధికారులు మిర్చి యార్డు సందర్శించి రైతులతో నేరుగా మాట్లాడి మిర్చిలో తేమశాతం ఎక్కువ లేకుండా తీసుకురావాలని అలా తీసుకొచ్చిన మిర్చికి మంచి ధర వస్తుందని. కావున రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత శ్రేణి కార్యదర్శి పి నిర్మల, చాంబర్ ఆఫ్ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి, చాంబర్ ఆఫ్ కార్యదర్శి వేద ప్రకాష్, కాటన్ సెక్షన్ అధ్యక్షులు సి. హెచ్. వీరా రావు, అధ్యక్షులు రంగారెడ్డి, కార్యదర్శి కే. సంపత్, రాజేష్, వివిధ సెక్షన్ల ప్రతినిధులు గుమాస్తాలు దడువాయిలు కార్మికుల సంఘ నాయకులు రైతులు పాల్గొన్నారు.

## నీలగిరి వార్త దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సిఐ పల్సం నాగరాజు గౌడ్



హయత్ నగర్ నీలగిరి వార్త (జనవరి 8):

నీలగిరి వార్త దినపత్రిక రూపొందించిన 2025 క్యాలెండర్ ను హయత్ నగర్ సిఐ పల్సం నాగరాజు గౌడ్ తన కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. పత్రికలు ప్రజలకు ప్రబదులుగా ఉండాలని కోరారు.ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పత్రిక ఎడిటర్ గుంటోజు విష్ణుమూర్తి, రిపోర్టర్ ఆంజనేయులు పాల్గొన్నారు.

## సైబర్ జాగృత దివాస్




కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

తేది. 08.01.2025 బుధవారం నాడు సైబర్ జాగృత దివాస్ సంధర్భంగా సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం విజన్ జూనియర్ కాలేజీ,కామారెడ్డి నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో

1. డిజిటల్ అరెస్ట్
2. ఏపీకే ఫైల్లు
3. బ్యాంకుల నుంచి నకిలీ కాల్స్
4. ఇన్వెస్ట్మెంట్స్ (స్టాక్) మోసాలు
5. డైల్ 1930 ప్రాముఖ్యత
6. గోల్డెన్ అవర్ ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం జరిగింది.

ఇట్టి కార్యక్రమం లో సైబర్ కానిస్టేబుల్ ప్రవీణ్, ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ రోజ మరియు కళాశాల విధ్యార్థులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ అభివృద్ధికి సర్వశక్తుల కృషి చేస్తా

### డైరెక్టర్ వలపి శెట్టి లక్ష్మీరాజ్యం



నీలగిరి వార్త కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్:-

కామారెడ్డి మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు వలపి శెట్టిలక్ష్మి రాజ్యం తనపై నమ్మకంతో డైరెక్టర్ గా నియమించిన మాజీ మంత్రివర్యులు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్రాలికి , కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా కైలాసు శ్రీనివాస్ రావు కాంగ్రెస్లో సుదీర్ఘ ప్రయాణం ఒక సోదరుల మాదిగ నడిచిందని కైలాసు శ్రీనివాసరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం.

## నూతన మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా ప్రమాణస్వీకారం చేసిన వైశ్య సోదరులకు శుభాకాంక్షలు

### ఉమ్మడి జిల్లా మహాసభ మాజీ అధ్యక్షులు: కొవ్వూరి జగన్



నీలగిరి వార్త:

కామారెడ్డి మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్లుగా ప్రమాణం స్వీకారం చేసిన వైశ్య సోదరులకు వలపి శెట్టి లక్ష్మిరాజ్యం దోమకొండ శ్రీనివాస్ కి అభినం దనలు తెలియజేసిన ఉమ్మడి జిల్లా మహా సభ మాజీ అధ్యక్షులు మాజీ నీల కంటేశ్వర ఆలయ చైర్మన్ కొవ్వూరు జగన్. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ వైశ్య సోదరులు ఉన్నత స్థానంలో ఉన్నత పదవులు ఉండాలని తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని . ఈ పదవి వచ్చేలా కృషి చేసిన కైలాస్ శ్రీనివాసరావుకు ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది.

## అంబేద్కర్ గార్డెన్‌లో ప్రమాదకరంగా ఉన్న కరెంట్ స్తంభాన్ని తొలగించాలి

### వేములవాడ అంబేద్కర్ విగ్రహ డెవలప్మెంట్ జేఏసీ



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి(దేవదాస్)

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ గార్డెన్ లో ప్రమాదకరంగా ఉన్న కరెంటు స్తంభన్ని మరొక చోటుకు తొలగించాలని వేములవాడ టౌన్ సెస్ ఏఈకి వినతి పత్రం ఇచ్చిన విగ్రహ డెవలప్మెంట్ జేఏసీ సభ్యులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా సుందరీకరణలో భాగంగా చేస్తున్న గార్డెన్ మధ్యలో ప్రమాదకరమైన కరెంట్ స్తంభం ఉండడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందువలన ఆ స్తంభాన్ని మరొక్క చోటుకు తొలగించి అంబేద్కర్ విగ్రహ చౌరస్తా అభివృద్ధికి సహకరించ గలరని జేఏసీ సభ్యులు కోరుకున్నారు ఈ కార్యక్రమంలో జింక శ్రీధర్ మూలే కిషోర్ గుడిసె మనోజ్ కుమార్ చెర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మిలీనియర్ ఫార్మర్ ఆఫ్ ఇండియా అవార్డు గ్రహీతకు సత్కారం



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ నియోజకవర్గంలో మారుమూల చందంపేట మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన లోకాసాని పద్మా రెడ్డి మిలీనియర్ ఫార్మర్ ఆఫ్ ఇండియా పురస్కారానికి ఎంపిక కావడంతో పోలేపల్లి యువ రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం వారికి శాలువలతో సత్కారం చేశారు.గత 50 ఏళ్ల నుండి సాగులో సరికొత్త మార్పులను ఆచరించి ముందుకు సాగుతూ..అలుపెరుగని రైతుగా పేరుగాంచి సాటి రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమంలో యువ రైతులు నాగిళ్ళ రవి, ఓరుకొండ రమణయ్య, మాజీ ఉప సర్పంచ్ సపావత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం రక్షణ సమితి క్యాలెండర్ ఆవిష్కరణ

### క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అడిషనల్ ఎస్పీ, ఆర్డీవో



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలో సమాచార హక్కు చట్టం రక్షణ సమితి ఆధ్వర్యంలో బుధవారం నాడు పట్టణంలోని అడిషనల్ ఎస్పీ, ఆర్డీవో తాసిల్దార్ ఎంపీడీఓ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం రక్షణ సమితి నూతన క్యాలెండర్ ను అడిషనల్ ఎస్పీ పి. మౌనిక, ఆర్డీవో రమణారెడ్డి సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. సందర్భంగా క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ అధికారుల పనితీరును ప్రశ్నించే హక్కు కేవలం సమాచార హక్కు చట్టం 2005 ద్వారనే సాధ్యమన్నారు. సమాచార హక్కు చట్టం 2005 ద్వారా ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగే పనితీరు,కార్యక్రమాలను తెలుసుకోవచ్చాన్నారు.సమాచార హక్కు చట్టం యొక్క ప్రాథమిక లక్ష్యం పౌరులకు సాధికారత కల్పించడం, ప్రభుత్వ పనిలో పారదర్శకత , జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడం, అవినీతిని అరికట్టడం మన ప్రజాస్వామ్యాన్ని నిజమైన అర్థంలో ప్రజల కోసం పనిచేసేలా చేయడం పాలనా సాధనాలపై అవసరమైన నిఘా ఉంచేందుకు పాలించిన వారికి ప్రభుత్వం మరింత జవాబుదారీగా ఉండేలా మెరుగ్గా అమర్చబడి ఉంటుంది. ప్రభుత్వ కార్యకలాపాల గురించి పౌరులకు తెలియజేయడానికి ఈ చట్టం బ్రహ్మాస్త్రం లా ఉంటుందని అని ఆయన అన్నారు. వారితో పాటు రాష్ట్ర ప్రధాన అజీజ్ మహమ్మద్ , కార్యదర్శి పగిడిమర్రి యాదగిరి కోశాధికారి ఆనంద్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్‌లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి




నీలగిరి వార్త, సూర్యాపేట:-

ఆటో డ్రైవర్ లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ ఐ సాయిరాం అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని కోర్టు చౌరస్తా వద్ద ట్రాఫిక్ నియమాలపై ఆటో డ్రైవర్ లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్ లు ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి వుండాలని అన్నారు. ప్రతి రోజూ తమ వాహనాల కండిషన్ చెక్ చేసుకోవాలని, ప్రయాణికులను క్షేమంగా గమ్య స్థానాలకు చేర్చాలని అన్నారు. ఆటో డ్రైవర్ లు మద్యం సేవించి వాహనం నడపరాదని, తక్కువ దూరం కూడ రాంగ్ రూట్ లో వెళ్లవద్దని తెలిపారు. ఓవర్ లోడ్ తో ప్రయాణం చేయవద్దని, రోడ్డు మీద వెళుతున్నప్పుడు ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా డ్రైవింగ్ చేయాలని, అతివేగం ప్రమాదకరమని చెప్పారు. ప్రతి ఆటోకు నంబర్ ప్లేట్ కచ్చితంగా వుండాలని, మైనర్ లకు తమ వాహనాల ఇవ్వవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆటో డ్రైవర్ లు పాల్గొన్నారు.

## పాస్టర్ దారావత్ సక్రం నాయక్ మృతి బాధాకరం

### పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన పాస్టర్స్

### సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు

### బిషప్ డా దుర్గం ప్రభాకర్



నీలగిరి వార్త, సూర్యాపేట:-

స్థానిక చివ్వేంల మండల కేంద్రంలోని పాండ్య నాయక్ తండా నందు తన స్వగృహం నందు దారావత్ సక్రం నాయక్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తన నివాసంలో బుధవారం రోజు ఉదయం 5 గంటలకు ప్రభు నందు నిద్రించ్చినారు. చివ్వేంల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రెవ.గుగులోతు బాలాజీ నాయక్, రీచ్ ఇండియా వ్యవస్థాపకులు ధరవత్ లాకు రేణుక నాయక్, పాస్టర్స్ పెలోషిఫ్ సూర్యాపేట నియోజకవర్గం అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్ లు ఆధ్వర్యంలో వారి పార్థివ దేహానికి పూల మాల వేసి ప్రార్థించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బిషప్ డా. దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ కోటియా నాయక్ తండా, తాళ్ల సింగారం తాండలలో పరిచర్య చేస్తున్నారని,చివ్వేంల మండలం లో గతంలో పాస్టర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గా పనిచేసారని,గొప్ప దైవజనులను కోల్పోయినమని బాధను వ్యక్తపరిచారు. వారు జిల్లా వ్యాప్తంగా 20 సంవత్సరాలుగా దేవుని పరిచర్య ఘనంగా చేశారని, తనకు భార్య అనసూర్య, పెద్ద కుమారుడు షాలేం నాయక్ (16) చిన్న కుమారుడు సాత్విక్ నాయక్ (13 ) అనీ అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం గౌరవ సలహాదారులు రెవ బొక్క ఏలీయా రాజు, సూర్యాపేట రూరల్ అధ్యక్షులు పాస్టర్ యల్క ప్రభాకర్, రూరల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ ఏర్పుల క్రిస్టోఫర్,రెవ.బానోత్ సుధాకర్ నాయక్ , రెవ. డా. పంది మార్కు, పాస్టర్ వరికుప్పల మత్తయి, పాస్టర్ బి.మోతిలాల్ నాయక్ , పాస్టర్ బి.లింగ నాయక్ , డి.సల్మాన్ లింగ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మ రామలింగంకు 10,000 ఆర్థిక సాయం

### అఖిలభారత యాదవ సంఘం మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి కొండ మల్లేశ్వరి శ్రీశైలం యాదవ్

### అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబానికి 10, వేలు ఆర్థిక సహాయం

### 18వ వార్డుకు చెందిన బొమ్మ రామలింగం యాదవ్ కు 10,000 ఆర్థిక సాయం

### ఆపదలో ఆదుకున్న 20 వార్డు కౌన్సిలర్ కొండ్ర మల్లేశ్వరి శ్రీశైలం యాదవ్

### కొండ్ర మల్లేశ్వరి శ్రీశైలం యాదవును అభినందించిన యాదవ సంఘం నాయకులు



దేవరకొండ నీలగిరి వార్త

సహాయం చేసే గుణం ఉండాలే కానీ ఎప్పుడైనా ఎక్కడైనా ఎలాంటి సందర్భంలోనైనా కులాలు మతాలు లేకుండా సహాయం అందించే వ్యక్తులు అరుదుగా ఉంటారు... అలాంటి వ్యక్తులు (మహిళా) దేవరకొండ పట్టణానికి చెందిన కొండ్ర మల్లేశ్వరి శ్రీశైలం యాదవ్ సంపాదించిందంతా వెళ్లేటప్పుడు తీసుకపోమని మనిషి జీవితంలో మంచి, చెడు, రెండు మాత్రమే మన వెంట వస్తాయని నమ్మిన వ్యక్తులు.... అవసరాలకు ఆపదకు అండగా ఉంటానంటూ యాదవ సమాజానికి భరోసా ఇస్తున్నారు. దేవరకొండ పట్టణంలోని 18 వ వార్డుకు చెందిన బొమ్మ రామలింగం అనారోగ్య సమస్యలతో గత కొంతకాలంగా బాధపడుతున్నారన్న విషయాన్ని తెలుసుకున్న పట్టణానికి చెందిన 20వ వార్డు కౌన్సిలర్ అఖిలభారత యాదవ మహాసభ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి కొండ్ర మల్లేశ్వరి శ్రీశైలం యాదవ్ బుధవారం యాదవ సంఘం సభ్యులతో కలిసి ఆయన ఇంటికి వెళ్లి 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆయన భార్య వెంకటమ్మకు అందించారు. ఈ సందర్భంగా కొండ్ర మల్లేశ్వరి శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ మానవతా దృక్పథంతో సహాయమందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నక్క వెంకటేష్ యాదవ్, కొండ్రా మహేష్ యాదవ్, నేతాల వెంకటేష్ యాదవ్ ,శవ్వ వెంకటయ్య యాదవ్,కొట్టం జంగయ్య యాదవ్, బచ్చమోని వెంకటయ్య యాదవ్, నేతల నరసింహ యాదవ్ ,మహేష్ యాదవ్. తదితరులు పాల్గొన్నారు.

## కొండ్ర మల్లేశ్వరి శ్రీశైలం యాదవ్‌ను సన్మానించిన యాదవ సంఘం నాయకులు

### అఖిల భారత యాదవ సంఘం మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శిగా నియామకమైన కొండ్ర మల్లేశ్వరి యాదవ్

### మహిళ యాదవ సంఘం బలోపేతానికి కృషి చేయాలి

### తన భర్త కొండ్ర శ్రీశైలం యాదవ్ ప్రోత్సాహం మరువలేనిది

### ప్రతి ఒక్కరూ మహిళలను ప్రోత్సహించాలి



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణం లోని 20వ వార్డు కౌన్సిలర్ కొండ్ర మల్లేశ్వరి శ్రీశైలం యాదవ్ తెలంగాణ రాష్ట్ర అఖిలభారత యాదవ సంఘం మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శిగా ఇటీవల నియామకం జరిగింది. ఈ సందర్భంగా దేవరకొండ పట్టణంలోని యాదవ సంఘం నాయకులు కొండ్ర మల్లేశ్వరి శ్రీశైలం యాదవును మంగళవారం మద్దెలమ్మ దేవాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవ సంఘం మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శిగా దేవరకొండ పట్టణానికి చెందిన కొండ్ర మల్లేశ్వరి శ్రీశైలం యాదవ్ను నియామకం చేయడం శుభపరిణామమని తెలిపారు. మహిళలు రాజకీయాల్లో రాణించాలని తెలిపారు. ఈ సందర్భంగా మల్లేశ్వరి యాదవ్ మాట్లాడుతూ తనకు వెన్నంటి ఉండి తన ఎదుగుదలకు ఎప్పటికప్పుడు ముందుకు నడిపిస్తున్న తన భర్త శ్రీశైలం యాదవ్ ప్రోత్సహం మరువలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు మాజీ ఎంపీపీ నల్లగాసు జాన్ యాదవ్ ,నక్క వెంకటేశ్ యాదవ్, బచ్చమోని వెంకటయ్య యాదవ్, నేతాళ్ల వెంకటేష్ యాదవ్, నల్ల గాజు విజయ్ యాదవ్, శవ్వ వెంకటయ్య యాదవ్ ,కే. మల్లయ్య యాదవ్ ,జయం వెంకట్ యాదవ్, నేతల యాదయ్య యాదవ్, నాగరాజు నరసింహ యాదవ్, పురోహితులు గంప ఫణి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రచార రథయాత్రకు హాజరైన ప్రజా యుద్ధనౌక డాక్టర్ ఏపూరి సోమన్న

### ఫిబ్రవరి 7న జరిగే మాదిగల లక్ష డప్పులు వెయ్యి గొంతుకల మహా ప్రదర్శన విజయవంతం చేయండి

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 08

మునగాల: మండల పరిధిలోనిబరకత్ గూడెం గ్రామంలో ఫిబ్రవరి 7 తేదీన హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు వేల సంస్కృతిక మహాప్రదర్శన కార్యక్రమాన్నివిజయవంతం చేయాలని కళానేతల ప్రచార రథయాత్ర.తెలంగాణలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగల నాయకత్వంలో ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్ మహానగరంలో నిర్వహించే లక్ష డప్పులు వేయి గొంతుల సాంస్కృతిక మహాప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఉమ్మడి పది జిల్లాలలో నెల రోజులపాటు కళా నేతల ప్రచార రథయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది నిన్న సూర్యపేటలో మొదలైన ప్రచార రథయాత్ర కార్యక్రమం రాత్రి మంగళవారం మునగాల మండల కేంద్రానికి చేరుకొని ఈరోజు మునగాల మండలం బరాకాత్ గూడెం గ్రామానికి చేరుకుంది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బహుజన యుద్ధనౌక లక్షదప్పుల సాంస్కృతిక నిర్వహణ అధ్యక్షులు ఏపూరి సోమన్న హాజరయ్యారు, వారుగ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి మాట్లాడుతూ, ఫిబ్రవరి 7వ తేదీన ఎస్సీ వర్గీకరణకై గౌరవ శ్రీ మందకృష్ణ మాది గారి నాయకత్వంలో జరగబోయే లక్ష దప్పుల రే గొంతుల సాంస్కృతిక ప్రదర్శనకు ప్రతి గ్రామం నుండి మాదిగవాడల నుండి ఇంటికి ఒక డబ్బు చొప్పున లక్షలాదిగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ కొరకు 30 ఏళ్లుగా పోరాటం చేసి సుప్రీం కోర్టు ద్వారా సాధించుకున్నప్పటికీ తెలంగాణలో వర్గీకరణ అమలు కాకుండా కొంతమంది స్వార్థపరుల కుట్రల వల్ల ఆలస్యం అవుతుందని వర్గీకరణ సామాజిక న్యాయపరమైన సమస్య కాబట్టి ఈ విషయాన్ని వెంటనే ప్రభుత్వం ఏమాత్రం ఆలస్యం చేయకుండా తెలంగాణలో అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు మాదిగలంతా ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్కు లక్షలాదిగా తరలిరావాలని తెలిపారు ఈ సందర్భంగా గ్రామంలో భారీగా ఊరేగింపు ర్యాలీ చేసి కళాకారులు ఆటపాటలతో తమ సందేశాన్ని వినిపించారు. ఈకార్యక్రమంలో, మహాజన సోషలిస్టు పార్టీ, ఎమ్మార్పీఎస్,ఉమ్మడి నల్గొండ జిల్లాఇన్చార్జి కందుకూరు సోమన్న మాదిగ. కళానేతల సంస్కృతిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కాటేపాక శంకర్. కళానేతల సూర్యాపేట జిల్లాఅధ్యక్షులు వీరస్వామి.ఎం.ఎస్.పి. జిల్లప్రధానకార్యదర్శి కొత్తపెల్లి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ,ఎం.ఎస్.పి. మునగాల మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీనుమాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్యమాదిగ. ఎమ్మార్పీఎస్ బరకత్ గూడ గ్రామ శాఖఅధ్యక్షులు. గుడిపాటి కనకయ్య. రాం పంగు రమేష్, జిల్లేపల్లి సైదులు, మొలుగూరి వెంకటేశ్వర్లు, యామపంగి వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.





## మలిదశ ఉద్యమకారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించండి

నీలగిరి వార్త గరిడేపల్లి

తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సమస్య పట్ల జిల్లా మంత్రి రాష్ట్ర ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించాలని 2 వ రోజు పాదయాత్ర గరిడేపల్లి లో అడుగుపెడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం చైర్మన్ రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ మలిదశ ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నాడు జేఏసీ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం జానపాడు దర్గా నుంచి సూర్యాపేట జిల్లా కేంద్రానికి చేపట్టిన పాదయాత్ర నేడు నేరేడుచర్ల గరిడేపల్లి మీదగా పొనుగోడు గడ్డిపల్లి ప్రధాన కూడళ్లల్లో మాట్లాడుతూ... గతశాసన సభ ఎన్నికలప్రచార సందర్భంగానాటి పిసిసి అధ్యక్షులు నేటి రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ శ్రీ ఏ రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు మలి దశ ఉద్యమకారులకు 250 గజాల స్థలంతో కూడిన ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారని అలాగే నెలకు 25 వేల రూపాయలు పెన్షన్ అందిస్తామని హామీ ఇచ్చి ఉన్నారని అట్టి హామీలను తక్షణమే అమలు చేయాలని ప్రధానంగా డిమాండ్ చేశారు. తెలంగాణఉద్యమంలో అకుంఠిత దీక్షతో పని చేసి అనేక నిర్బంధాలకు లోనై, అనేక కేసుల పాలై జైళ్ల పాలై అసమాన త్యాగాలు చేసి 2001 నుంచి 2014 వరకు జీవితంలో అత్యంత విలువైన సమయాన్ని వెచ్చించి, కుటుంబాలకు దూరమై 1400 మంది విద్యార్థుల ఆత్మ బలిదానంతో ఏర్పడ్డ తెలంగాణకు నాడు బీజం వేసిన మలిదశ ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర్చాల్సిన బాధ్యత పాలకులపై ఉందని వారు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ధనుంజయ నాయుడు రాం సైదులు, ఇంజమూరి రాజేష్, దనయ్యగౌడ్, పోకల వెంకటేశ్వర్లు, పిడమర్తి అంజి, తెలబాటి నరేష్,పోలిశెట్టి రామయ్య, మామిడి అంజయ్య, మచ్చ హుస్సేన్, పగిడిలింగ స్వామి, హుస్సేన్, పెరుమాళ్ళ సతీష్ వల్లంకొండ హరి బాబు,నాగార్జున చిలక బాబు, వల్లం కొండ హరిబాబు రానపంగ సైదులు, వనపట్ల శోభ, ఇంతియాజ్, అమరవరపు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు



## ఐదు లక్షల రూపాయలతో సి సి రోడ్డు శంకుస్థాపన

నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్

అభివృద్ధిలో భాగంగా బుధవారం బూరుగడ్డ గ్రామంలో ముదిరాజ్ బజార్ నుండి దేవాలయం వరకు ఐదు లక్షల సిసి రోడ్డు కు హుజూర్నగర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ సర్పంచ్ అరుణ్ కుమార్ దేశ్ముఖ్ మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్‌లు శంకుస్థాపన చేసినారు వారు మాట్లాడుతూ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ముంచేందుకు కృషి చేస్తున్నాడు రాబోయే కాలంలో గ్రామంలో మిగిలిన సిసి రోడ్లు లింకు రోడ్లు అన్నిటిని కూడా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆశీస్సులతో పూర్తిచేయడం జరుగుతుంది అని అన్నారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎరగాని బిక్షం గడ్డం నాగయ్య వై ఎంకన్న ఎరగని నరసింహారావు సురభి గురవయ్య గోపి వీరబాబు మట్టపెల్లి వీరబాబు శేఖర్ రాగం లింగయ్య సోమగాని నాగరాజు ఎరగాని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఏ ఎస్ పి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఏ కుల రాజారావు

### మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు



దేవరకొండ నీలగిరి వార్త

నూతనంగా దేవరకొండ ఏఎస్పీగా మౌనిక నీ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరము శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏకుల రాజారావు నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఏ కుల సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయిని చంద్రమౌళి, బత్తుల దినాకర్ నాగటి హరీష్ బెజవాడ శంకర్ గౌడ్ నంది వెంకటయ్య బయ్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## 12వ వార్డులో బోరుబావి ప్రారంభం



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలోని 12వ వార్డులో వడ్డెర కాలనీలో ఈరోజు ఎమ్మెల్యే మదన్ మోహన్ విడుదల చేసిన నిధులతో మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ బోరుబావని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ మాట్లాడుతూ వేసవిని దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే మదన్ మోహన్ నీటి ఎద్దడి రాకుండా ముందుచూపుతో వ్యవహరిస్తున్నారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు విద్యాసాగర్, కంఠం, అల్లం శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది.

# మత సామరస్యాలకు ప్రతీక ఉర్సు ఉత్సవమని పేర్కొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్

### గోపినగర్ ఉర్సు మహొత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

ముస్లిం సోదరులు ఆరాధ్య దైవంగా భావించే ప్రముఖ ప్రసిద్ధి గాంచిన "ఖ్వాజ గరీబ్ నావజ్" దర్గా ఉత్సవానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేకమైన గంధం, చాదర్ నెహ్రూనగర్ కమిటీ హాల్ వద్ద నుండి ఊరేగింపుగా భక్తి శ్రద్దలతో మొదలై దర్గా వరకు చేరుకుని "ఖ్వాజ గరీబ్ నావాజ్" బాబాకు సమర్పించిన కార్పొరేటర్ అనంతరం దర్గాను దర్శించి చాదర్, పూల మాలలు కప్పి ముస్లిం పెద్దలచే ప్రత్యేక ప్రార్థనలు చేసారు. అనంతరం దర్గా నిర్వాహకులు కార్పొరేటర్‌ని శాలువాతో, పూల మాలతో ఘనంగా సత్కరించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ..ఉర్సు ఉత్సవం మత సామరస్యాలకు ప్రతీక అని అందరు కలిసికట్టుగా ఉండి ప్రశాంతమైన వాతావరణంలో ఉర్సు ఉత్సవాలను జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యాదా గౌడ్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మా, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, రజాక్, దస్తగిర్, ఖాజా, రియాజ్, నవాజ్, జానీ, ఇజాజ్, ఈల్యాస్, నూర్, అబ్దుల్ గని, యూనుస్, ఇన్ఫాన్, ముసలయ్య, రవి, వెంకటేష్, సత్యనారాయణ, సైదులు, మహిళలు దివ్య, నిరూప స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక బీబీపేట





కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా బిబిపేట మండల కేంద్రంలో బుధవారం రోజు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక 33/11కేవీ బీబీపేట్ సబ్ స్టేషన్ నందు ఉదయము 10:30 గంటల నుండి మధ్యాహ్నం 01:00 వరకు నిర్వహించడం జరిగింది. ఇట్టి బీబీపేట పరిష్కార వేదిక నందు రామకృష్ణ సి జి ఆర్ ఎఫ్ తెలంగాణ ఎన్పీడీసీఎల్ నిజామాబాద్ వారు మాట్లాడుతూ.... కామారెడ్డి జిల్లా లో ఏర్పాటుచేసిన పరిష్కార వేదికలు బీబీపేట, దోమకొండ, రాజంపేట మరియు భిక్నూర్ మండలాలలో నిర్వహించబడింది. ఈ వేదికలలో దోమకొండ మండలంలో గల సంగమేశ్వర్ గ్రామం నుండి బొమ్మ రాములు, తండ్రి మల్లయ్య నుండి ఒక ఫిర్యాదు డిడి డబ్బులు కట్టినా కానీ పోల్ మాత్రం రాలేదని ఫిర్యాదు వచ్చిందన్నారు ఫిర్యాదులు ఎక్కువ రాలేదు అంటే మా యొక్క సిబ్బంది వినియోగదారులకు సేవలు అందించడం ముందంజలోనే ఉంది. దీంట్లో ఎలాంటి అనుమానం లేదని అన్నారు. ఇదే కాకుండా వినియోగదారులు ఇక్కడే కాకుండా మా ఆఫీస్ కు ఒక లెటర్ ద్వారా నైనా ఆన్లైన్ ద్వారా కూడా తమ సమస్యలపై పిర్యాదు చేసి పరిష్కారం పొందగలరని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో లకావత్ కిషన్ సిజిఆర్ఎఫ్, మర్రిపల్లి రాజా గౌడ్ సిజిఆర్ఎఫ్ నిజామాబాద్, శ్రీహరి ఏవో ఇంచార్జ్ కామారెడ్డి, కమలాకర్ జీవో దోమకొండ, విజయ భాస్కర్ ఏఈ బీబీపేట, చంద్రకాంత్ సబ్ ఇంజనీర్, సంపత్ కుమార్ లైన్ ఇన్స్పెక్టర్, లైన్మెన్లు, జె ఎల్ ఎమ్ లు, సిఎల్ వర్కర్స్ ఆపరేటర్స్ అందరూ పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకోండి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.




ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాల కోసం విద్యార్థినీ, విద్యార్థులు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా నేడొక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరంలో వివిధ గురుకులాల్లో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాల కోసం ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరి 23న కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించ నున్నందున, గురుకులాల్లో విద్యను అభ్యసించదల్చిన బాలబాలికలు ద్వారా ఆన్లైన్లో ఫిబ్రవరి 01వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తు చేసుకునేందుకు కుల, ధ్రువీకరణ పత్రం నెంబరు, ఆదాయ ధ్రువీకరణ పత్రం నెంబరు, ఆధార్ కార్డు నెంబరు, బర్త్ సర్టిఫికెట్, ఫోటో అవసరమని తెలిపారు. పై ధ్రువీకరణ పత్రాల సత్వర జారీ కోసం కలెక్టరేట్లో సహాయ కేంద్రం ఏర్పాటు చేశామని, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ కేంద్రం తెరిచి ఉంటుందని అన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలకు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుండి 9 వ తరగతి వరకు ఖాళీ సీట్లలో ప్రవేశాల కోసం, గౌలిదొడ్డి లోని సాంఘిక సంక్షేమ గురుకులంలో 9వ తరగతిలో ప్రవేశాల కోసం, ఖమ్మం లోని గిరిజన సంక్షేమ గురుకులం, పరిగిలో ఎస్.ఓ.ఈలలో 8 వ తరగతిలో ప్రవేశాలకై, అలుగునూరులోని సి.ఓ.ఈలో 9 వ తరగతిలో అడ్మిషన్ల కోసం, రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్ లో 6 వ తరగతిలో ప్రవేశాల కోసం ఆసక్తి గల విద్యార్థులు ఆన్లైన్ ద్వారా గడువులోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# హామీలపై నిలదీసినందుకే కేటీఆర్ పై కేసులు

కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్న రేవంత్ సర్కార్

కేసులతో భయపెట్టాలని కుట్రలు పన్నుతున్నారు

నయా పైసా అవినీతి జరగలేదని ఎన్నోసార్లు కేటీఆర్ చెప్పారు

హైదరాబాద్ ఇమేజ్ పెంచేందుకే ఫార్ములా ఈ రేసు పెట్టారు

అభివృద్ధి చేయలేక ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం

ప్రజలు తిరగబడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి

భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ధ్వజం

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణలో కక్షసాధింపు రాజకీయాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కుట్ర పూరితంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తుందని వెల్లడించారు. కేసులతో భయపెట్టాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసులకు భయపడే ప్రసక్తే లేదని ఏనాడో కేటీఆర్ వెల్లడించారని తెలిపారు. ఉద్యమంలో ఇలాంటి కేసులను ఎన్నో చూసి వచ్చారని, రేవంత్ రెడ్డి తాటాకు చప్పుళ్లకు భయపడేవాళ్లు ఎవరూ లేరన్నారు. హైదరాబాద్ ను విశ్వనగరంగా తీర్చిదిద్దిన కేటీఆర్ పేరును జీర్ణించుకోలేకపోతున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి చేయని తప్పును జరిగినట్లుగా చూపించే ప్రయత్నాలను మానుకోవాలని హెచ్చరించారు. ఫార్ములా ఈ రేసు కేసులో నయా పైసా అవినీతి జరగలేదని కేటీఆర్ పలు సార్లు చెప్పారన్నారు. గ్రీన్ కో కంపెనీకి ప్రభుత్వం నుంచి ఎలాంటి సొమ్ము వెళ్లలేదని, రేవంత్ డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే కేసును పెడుతున్నారని కేటీఆర్ చెప్పారని గుర్తు చేశారు. విచారణను ఎదుర్కోవడానికి కేటీఆర్ సిద్ధంగా ఉన్నారన్నారు. రానున్న రోజుల్లో భారాస నేతలపై కేసులను మరిన్ని పెట్టినా వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకే కేసులు పెట్టి వేధింపులకు గురి చేసేలా కుట్రలు పన్నుతున్నారని రవీందర్ యాదవ్ మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని అడిగినందుకే జీర్ణించుకోలేక కాంగ్రెస్ ప్రభుత్వం కేసులతో ఇబ్బందులు పెట్టే వ్యవహారాలను చేస్తుందన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని తెలిపారు. రేవంత్ ప్రభుత్వంపై జనం తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. భారాస కార్యకర్తలు అధైర్య పడొద్దని, పోరాటానికి సిద్ధంగా ఉండాలని రవీందర్ యాదవ్ పిలుపునిచ్చారు.

# హైడ్రా రంగనాథ్ సారు వీటిపై కూడా దృష్టి పెట్టింది

అక్రమ నిర్మాణాదారులపై భరతం పట్టండి.

శేరిలింగంపల్లి సర్కిల్‌లో చైన్‌మైన్ల దే అధికారం

వీళ్ళు మారింది. సర్కిళ్ళు మాత్రమే

అదే తీరు అదే దందా వీరి అండ దండలతో రెచ్చిపోతున్న బిల్డర్లు

శేరిలింగంపల్లి నీలగిరి వార్త




శేరిలింగంపల్లి ఈ సర్కిల్ పరిధి లో ఉన్న కొండాపూర్ గచ్చిబౌళి, శ్రీరాం నగర్ బ్లాక్ ఏ,బి, సి ఏరియాలలో పదులకొద్ది కాదు కాదు వందల కొద్ది అక్రమ నిర్మాణాలు వెలిస్తుంటే టౌన్ ప్లానింగ్ అధికారులు చూసి చూడానట్టు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు ముఖ్యంగా ఈ సర్కిల్ లో చైనమైన్ల దే అధికారం ఫ్లోర్ చొప్పున వీరు ఎంత అంటే అంతా ఇచ్చుకోవాల్సిందే చైన్ మైన్లు సర్కిల్ ' మారారు అదే తీరు అదే దందా టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోరు చైన్ మైన్లె బి ల్డర్ల తో ఫ్లోర్ చొప్పున మాట్లాడి . పై అదికారులకు ముట్ట చెప్పడం పరిపాటి అయింది అని స్థానికులు ఆరోపిస్తున్నారు. హైడ్రా రంగనాథ్ పట్టించుకొని తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.మరి ముఖ్యంగా పర్మిషన్ లకు మించి అక్రమ నిర్మాణాలు అందుకే వెలిస్తున్నా పట్టి%శీ%చు కోవటం లేదని అంటున్నారు. రాఘవేంద్ర కాలని లో ఇన్ని అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నా కనీసం జోనల్ కమీషనర్ కూడా పట్టించు కోవడం లేదని ఆరోపిస్తున్నారు జోనల్ కమీషనర్ ఇచ్చిన ఆదేశాలు ఎక్కడికి పోయినట్టు ఇప్పటికైనా జోనల్ కమీషనర్ లేదా. హైడ్రా రంగనాథ్ పట్టించు కొని ఇటు బిల్డర్లపై. అటు అధికా' రులపై తగిన చర్యలు తీసు కోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ముత్యాల ముగ్గుల పోటీలు

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా ఈరోజు శేరిలింగంపల్లి ఎంఐజి డివిజన్ పరిధిలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ " లిపరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు" అని అన్నారు. " ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరం మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము" అని అన్నారు. " ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపు పిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి. ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటి లోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీర భంగిమలలో పనిచేయవలసి ఉటుంది. ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెల రోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు" అని అన్నారు. ఈ పోటీలలో 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ కవిత కళాశాల సిబ్బంది ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు తలుచుకుంటే




### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా కాంగ్రెస్ నాయకులను రోడ్లపైన తిరుగలేరు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నిన్న జరిగినటువంటి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంపై జరిగిన దాడిని ఖండిస్తూ ఈరోజు వరం గల్ తూర్పు నియోజకవర్గం లోని చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేసిన కార్యక్ర మంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ జిల్లా అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ శ్రీ ఎర్రబెల్లి ప్రదీప్ రావు. ఈ కార్యక్రమంలో ప్రదీప్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కూర్చుని కాపాడుకోవడానికి భారతీయ జనతా పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ గుండాల తో ధ్వంసం చేసే కార్యక్రమాన్ని తీవ్రంగా ఖండిస్తూ, భారతదేశంలో 20 కి పైగా రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉన్నది కానీ మా పార్టీ సిద్ధాంతాల మేరకు ప్రతి ఒక్క కార్యకర్త నిబద్ధతో కూడి ఉంటారు. మా కార్యకర్తలు తలుచుకుంటే దేశంలోనే ఏ ఒక్క కాంగ్రెస్ రాష్ట్ర కార్యాలయాలను విడిచిపెట్టారు తస్మాత్ జాగ్రత్త.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ, కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్ జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, తాబేటి వెంకట్ గౌడ్, ఎరుకల రఘునాథ్ రెడ్డి, గడల కుమార్ జిల్లా కార్యదర్శి గోకే వెంకటేష్, పొట్టి శ్రీనివాస్ గుప్తా జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నే రవీందర్ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కందిమల్ల మహేష్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైరి నాగరాజు, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గోవింద్ సింగ్ మరియు తదితర బిజెపి సీనియర్ నాయకులు వివిధ మోర్చాల అధ్యక్షులు డివిజన్ అధ్యక్షులు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.




శేరిలింగంపల్లి నీలగిరి వార్త

సివిల్ రిటైర్డ్ ప్రొఫెసర్ కృష్ణ నివేదితను పూల మొక్కను ఇచ్చి సన్మానము చేస్తున్న యూనివర్సిటీ రిజిస్ట్రార్.

# నల్ల బ్యాడ్జిలతో కాంగ్రెస్ శ్రేణుల నిరసన



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రియాంక గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ బీజేపీ పార్లమెంట్ సభ్యులు రమేష్ బీధురిన్ని వెంటనే అరెస్టు చేయాలని వరంగల్ బస్ స్టాండ్ సమీపంలో వున్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జి ధరించి నిరసన వ్యక్తం చేసిన కాంగ్రెస్ శ్రేణులు.

# మెడికల్ షాపుపై దాడులు నిర్వహించిన డ్రగ్స్ కంట్రోల్ టీం పోలీసులు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రభుత్వం నిషేదించిన మందును విక్రయిస్తున్నట్లుగా సమాచారం రావడంతో డ్రగ్స్ కంట్రోల్ టీం పోలీసులు, ఔషధ నియంత్రణ అధికారులు బుధవారం సాయంత్రం వరంగల్ పోస్ట్ ఆఫీస్ ప్రాంతంలోని గుడ్ హెల్త్ మందుల షాపులో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ప్రభుత్వం నిషేంధించిన మత్తు కలిగించే టాబ్లెట్లను వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా యువతకు విక్రయిస్తునట్లుగా అధికారులకు నిర్ధారణ రావడంతో పాటు సదరు మందుల షాపు నుండి నిషేధిత టాబ్లెట్లను పోలీసులు స్వాధీనం చేసుకొని. మందుల షాపు యజమానిని అధికారులు అదుపులోకి తదుపరి దర్యాప్తు కోసం నిందితుడిని ఇంతేజార్గంజ్ పోలీసులకు అప్పగించడమైంది. ఈ తనిఖీల్లో ఇన్స్ స్పెక్టర్ సురేష్, ఆర్.ఐ శివ కేశవులు,వరంగల్ డ్రగ్ కంట్రోల్ ఇన్స్ స్పెక్టర్ అరవింద్ కుమార్, ఆర్. ఎస్. ఐ పూర్ణ తో పాటు డ్రగ్స్ కంట్రోల్ పోలీసులు , డ్రగ్ కంట్రోల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఎం.డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ భద్రాచలం డిపో ఎండి పిలుపుమేరకు ఈ రోజు జరిగిన రక్తదానం కార్యక్రమాన్ని భద్రాచలం డిపో నందు నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి రెడ్ క్రాస్ సంస్థ వారు మరియు లయన్స్ క్లబ్ సంస్థ వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో డిపో మేనేజర్ తిరుపతి గారితో పాటు ఆర్టీసీ సిబ్బంది మరియు అద్దె బస్సు యజమానులు అధిక సంఖ్యలో పాల్గొని 31 మంది రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు డిపో మేనేజర్ తిరుపతి అందరికి పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమనికి సి ఐ గౌతమీ, స్టేషన్ మేనేజర్ వీర వెంకన్న, అద్దె బస్సు యజమానులు రామకృష్ణ, కొండబాబు, శ్రీనివాస్ ప్రసాద్,ఏ వి రెడ్డి,శేఖర్ రెడ్డి,పుష్కల్ మరియు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

